యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

PUBLISHED FROM
VISAKHAPATNAM

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

సంపుటి : 11 సంచిక : 5 2016 అక్టోబర్ 16-31 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. A .P, INDIA.
Call : 9346960601, 9866113513.
mail@christavanaadu.com, christavanaadu@gmail.com
info@christavanaadu.com & christavanaadu1@yahoo.co.in

సత్యవాక్య పోరాటంలో
11 వ,
సంవత్సరం

WhatsApp : 8333012184
www.christavanaadu.com
www.christavanaadu.weebly.com
www.facebook.com / christavanaadu


'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★


స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో
వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!
నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు
వివరములకు :
ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222




భూమిపై ఇప్పటివరకు జన్మించిన వారిలో యేసుక్రీస్తుకు వున్న స్థానం మరెవ్వరికీ లేదన్నది జగమెరిగిన సత్యం, మానవ జీవితాలలో కాలానికి వున్న ప్రాముఖ్యత మరిదేనికి లేదు. గడిచిన కాలాన్ని వెనక్కి తేలేము. రాబోయే కాలంలో ఏం జరుగుతుందో చెప్పలేము. అలా భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడేనని, మానవులెవరూ చెప్పజాలరని ఆస్తికుల (దేవుడున్నాడని నమ్మేవారు) నమ్మిక. కాలాన్ని లోబర్చుకుని శాసించేవాడు దేవుడేనని బైబిలు చదివిన వారెవరైనా సులువుగా గ్రహించగలరు. అందుకు నిదర్శనంగా దేవుని కుమారునిగా లోకంలో క్రైస్తవులచే కీర్తించబడుతున్న యేసుక్రీస్తు జీవించు సమయంలో ఆయనే పలికినట్లు బైబిల్‌నందు వ్రాయబడిన మాట.... 2



మరణం మానవునికి ...
మాధవునికి కాదు

- సత్యసాయి




'శ్రమ' మనలోనున్న
పనికిరానివన్నీ తీసేస్తుంది

- బిషప్.ఎం.ఎ.పాల్,
విశాఖపట్నం



మనసులో ప్రేమ పుట్టడానికి ఒక్క నిమిషం చాలు. కాని నిజమైన ప్రేమను మనసులోంచి తుడిచేయాలనుకుంటే ఒక్క యుగం చాలదు.

-నిత్యామీనన్



సౌత్ ఈస్ట్ ఇండియా రీజియన్ వై.ఎం.సి.ఎ.లో
ఇంటి దొంగలు

రోలాండ్ విలియమ్స్ అనిల్‌కుమార్ ఛార్లెస్

ప్రథమ సంచిక సంపుటి - 1 ముద్రణ : సౌత్ ఈస్ట్ ఇండియా రీజియన్ వై.యం.సి.ఎ.ల పరిరక్షకులు వెల : అమూల్యం

## ఆంధ్రప్రదేశ్

'వైయంసిఎ లో ఇంటి దొంగలు' అంటూ కరపత్రాల పంపిణీ విశాఖలో జోరుగా సాగుతోంది. రోలాండ్ విలియమ్స్, మరికొందరితోబాటు ఆయన అల్లుడ్ని టార్గెట్ చేస్తూ కోట్లాది రూపాయల అక్రమాలకు వారు పాల్పడ్డారన్నది ఆ కరపత్రాల్లో కనబడుతోంది. అందుకు 'డాక్యుమెంట్' ఆధారాలను చూపుతు, వారి అక్రమాలకు చెల్లుచీటి ఇవ్వాలని వైయంసిఎ వారందరికీ ఆ కరపత్రాల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నదో వర్గం. ఏదేమైనా వైయంసిఎ ఇలా వీధిన పడడాన్ని చాలామంది తప్పుపడుతున్నారు. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!

## తెలంగాణ సికింద్రాబాద్

# వైఎంసిఎ


- సంస్థ చేతిలో ఉంటుందా!
- ప్రభుత్వం చేతిలోకి వెళ్లనుందా!

విశ్వాసుల్లో పై వాటికి సంబంధించిన చర్చలు సా..గుతూనే ఉన్నాయి.

(మరిన్ని వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో)

# మొదటి స్థానాల్లో తెలుగు రాష్ట్రాలు!





'తెలుగు వారికి రెండు రాష్ట్రాలు' అని రాష్ట్రం వీడకపోకముందే ఎవరూ ఊహించకముందే! 'క్రైస్తవనాడు' రాసింది.. కోరింది. రెండుగా విభజింపబడితే తెలుగువారందరికీ మేలు జరుగుతుందన్నది 'క్రైస్తవనాడు' నమ్మింది.. ప్రార్థించింది. సమైక్యరాష్ట్రం కావాలన్న ప్రార్థనల్లో.. మీటింగుల్లో 'క్రైస్తవనాడు' ఏకీభవించలేదు.

రెండుగా రాష్ట్రాలు వీడితే ఇరు రాష్ట్రాలకు జరిగే నష్టాలు ఎలా ఉంటాయోనన్నది రకరకాల విన్యాసాలతో నాటి పాలకులు ప్రజాప్రతినిధులు చెప్పేవారు. కాని, వీడితేనే మేలు జరుగుతుందన్నది 'క్రైస్తవనాడు' నమ్మకం. అందుకు తగ్గట్లే 'క్రైస్తవనాడు' నాడు రాసేది. ఆ యా 'కాపీలు' వెబ్‌సైట్లో పాఠకులు చూడొచ్చు. లేదా మాయొద్ద ఫైల్ కాపీలుగా ఉన్నాయి ఎవరైనా చదవొచ్చు. 'క్రైస్తవనాడు' కోరినట్లే ఎందరో తెలంగాణ ప్రాంతీయులు కోరారు. ఆంధ్రప్రాంతం వారు మాత్రం నాయకుల మాటలనుబట్టి కోరేందుకు ఇష్టపడలేదు.

ఆంధ్రప్రాంతంలో 'క్రైస్తవనాడు'లా కోరిన వారు అతి తక్కువశాతమే. నాయకులన్నట్లు జరగలేదు.. తెలంగాణకు కరెంటు కష్టాలు లేవు. నక్సలైట్లు ప్రభావం పెరగలేదు. ఆర్థికంగా వెనుకబడలేదు. ఇక ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా ముందుకు దూసుకెళ్తుందన్నది కంటికి కనబడే నిజం. ప్రతిజిల్లా అభివృద్ధికై పరుగెడుతుంది. సొంత రాజధాని అపూర్వంగా నిర్మించబడుతోంది. పరిపాలనే ఇక్కడినుంచి మొదలైంది.

తెలుగు రాష్ట్రాలకు మంచి నాయకులు రావాలి. కేంద్రంలో స్థిరమైన ప్రభుత్వం రావాలన్నది నాడు 'క్రైస్తవనాడు' బలీయమైన కోరిక. అందుకు తగ్గట్లే కేంద్రంలో మోదీ, మన తెలుగు వారికి చంద్రబాబు, కెసీయార్ లు ముఖ్యమంత్రులై ముమ్ముందు నడిపిస్తున్నారు. నేడు నెం1 స్థానాల్లో నిలబెట్టారు. వారు పాలన ప్రారంభించగానే మోదీ, చంద్రబాబు, కెసియార్‌ల ఫోటోలతో వారి ఆరోగ్యం కలకాలం బాగుండాలని ప్రార్థించింది 'క్రైస్తవనాడు'. అందర్నీ ప్రార్థించాలనీ కోరింది. అందుక్కారణం.. వారి పాలన పూర్తిగాసాగాలి.. ప్రజలకు మేలు జరగాలి. అదిప్పుడు చూస్తూనే ఉన్నాం. మనకోసం మనం ప్రార్థిద్దాం అది దేశాన్ని ముమ్ముందుకు నడుపుతుందన్నది క్రైస్తవ నాయకుల, పాస్టర్ల విశ్వాసుల కోరిక.

## విశాఖపట్నం

# ట్రినిటి లూథరన్ చర్చ్ నిర్మాణంలో...
# అవినీతి?! సంఘపెద్దల పాత్ర ఏంటి?

చర్చ్ నిర్మాణంలో అనేక వివాదాలు తలెత్తాయని తెలుస్తోంది. దాని బాధ్యులుగా ఒకర్నొకరు చెప్పుకొంటూ గ్రూపులుగా వీడిన సంఘపెద్దలు! సంఘస్తుల్లోను రెండు గ్రూపులకు కొమ్ముకాస్తున్నవారున్నారని వినికిడి.

ప్రస్తుత పెద్దల్ని టార్గెట్ చేస్తూ కరపత్రాల పంపిణీ చేసారు. విశాఖలో పేరెన్నికగన్న సంఘంగా గుర్తింపు పొందిన 'ట్రినిటి' ఇలా వివాదాల్లో చిక్కుకొనడాన్ని విశాఖ క్రైస్తవులు జీర్ణించుకోలేకపోతున్నారు.





పాస్టర్ దొరైరాజు, డి.జె.అనిల్ కుమార్, శ్రీమతి జెస్సి సోమయాజులు


(వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో)

# సిబిసియన్‌సి (CBCNC) లో
# బలమైన శక్తిగా.. డా.ఆర్.ఎస్.జాన్!




'సిబిసియన్‌సి'కి సంబంధించిన అనేక ఆస్తులు వివాదాల్లోనే ఉన్నాయి. మరికొన్ని ఆస్తులు ఎవరి ఆధీనంలో ఉన్నవి వారే స్వాధీనపరచుకుని తిష్టవేసుకు కూర్చున్నారు.. అనుభవిస్తున్నారు. అయినకాడికి అమ్ముకు తింటున్నారు. దేవుని సొమ్ములు దోచిన వారెవరైనా బాగుపడరు.. చెడిపోతారు.. తమ సాక్ష్యాల్ని పోగొట్టుకొంటారంటూనే వాటిని అమ్ముకొంటున్న వైనం ఒకింత ఆశ్చర్యం కలిగించకమానదెవరికైనా! అలాంటోళ్లు నాయకులుగానే చలామణి అయిపోవుట చూస్తుంటే వారికసలు దేవుని భయం లేనట్లుందన్న చర్చలు విశ్వాసుల్లో పెరిగిపోతున్నాయి. వారికి ఎటువంటి సిగ్గు అనిపించదాయన్న చర్చలూ ఊపందుకుంటున్నాయి. అడ్డదారిన ఆస్తులు అనుభవిస్తూ.. అమ్ముకొంటూ విలాసాలు అనుభవిస్తూ పిల్లల్ని ఉన్నతంగా పెంచుతున్నామనుట చూస్తుంటే అసహ్యమేస్తుందని 'ఆస్తులు ఆక్రమించుకొన్న, అమ్ముకొన్న వారిని' గురించి బాప్టిస్టుల్లో బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి. అలాంటి తరుణంలో బాప్టిస్టులకో మెచ్చుతునకగా 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ లభించారన్నది నేడు అత్యధికంగా బాప్టిస్టుల్లో వినబడుతున్నమాట. నిస్వార్థపరులు, నిజాయితీకి విలువిచ్చేవారు, దాతృత్వాన్ని జీవితాన భాగస్వామిగా చేసుకొన్న డా.ఆర్.ఎస్.జాన్ మాత్రమే నేడు 'సిబిసియన్‌సి' ని ఓ కొలిక్కి తేగలరని అత్యధిక బాప్టిస్టులు భావిస్తున్నారని తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగానే ఆయన సిబిసియన్‌సి యొక్క ఆస్తుల పరిరక్షణకు.. వాటి ద్వారా సంఘానికి మేలు జరగాలన్న సంకల్పంతో అందర్నీ సమాయత్త పరుస్తున్నారు. సమావేశాలు నిర్వహిస్తున్నారు. మమేక పరుస్తున్నారు.

అందరు ఒక్కతాటిపైకి రావాలని, తద్వారా సిబిసియన్‌సి ఆస్తులు పరిరక్షించబడాలని, సంఘానికి మేలు జరగాలన్నది అనేకుల ప్రార్థన కూడాను అది ఎంత వేగంగా నెరవేరితే అంత మంచిదని బాప్టిస్టులు భావిస్తున్నారు.



## ప్రసన్నబాబు కు బెయిల్!

(2లో)

## విజయనగరం 'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్' ప్రారంభోత్సవం సందర్భంగా నవంబర్ 22-25 వరకు జరిగే కార్యక్రమాలకు అందర్నీ సంఘస్తులు ఆహ్వానిస్తున్నారు.

(2లో)




(మొదటిపేజీ తరువాయి)

**"కాలములను, సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు. వాటిని తెలుసుకొనుట మీపనికాదు ★**

దేవుని స్వాధీనంలో వున్న కాలాలు, సమయాలు మనిషి తెలుసుకొనుటకు ప్రయత్నించి భంగపడుట మనమనేక సార్లు చూస్తుంటాము. రేపేమి జరుగుతుందో మానవమాత్రులెవ్వరూ చెప్పజాలరు. అలా ఎవరైనా చెబితే వారి మాటలు నమ్మినవారు అమాయకులే! వారిని ఆ మాటలు ఆ పూటకు ఆనందింపచేయగలవేమోగాని తరువాత దినాల్లో వారి ఆనందం నీరుగారిపోవచ్చు.

కాలాన్ని లెక్కించుటకు శకపురుషునిగా యేసుక్రీస్తును నియమించిందెవరు? ఆలోచించాలి. ఆలోచిస్తే ఇది మన కన్నులకు ఆశ్చర్యం. పరలోకంలోనున్న దేవుడే తన కుమారుడైన యేసుక్రీస్తును నియమించి అందరిచే ఆమోదయోగ్యమైయేట్లు చేసారన్న మన నమ్మిక ఎంతో విశ్వసనీయమైందనుట అతిశయోక్తి కాదు. అందుకు మన తండ్రియైన దేవునికి స్తోత్రం. మానవులను తమ పాపాలనుండి విముక్తి చేసి మరణానాంతరం తన చెంతకు చేర్చుకొనుటకు వేసిన ప్రణాళికే ఇలలో ప్రభువైన యేసుక్రీస్తు జననం. తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును భూలోకానికి పంపి తన చిత్తం సంపూర్ణంగా నెరవేర్చుకున్నట్లు బైబిలు చదివిన క్రైస్తవులందరికిని తెలుసు. దేవుని చిత్తాన్ని సంపూర్ణంగా భూమిపై యేసుక్రీస్తు నెరవేర్చుటచే ఆయనకు మానవులందరిపై అధికారం ఇవ్వబడిందని తలంచవచ్చు. అందువలన క్రైస్తవులందరూ బైబిలు గ్రంథ ప్రాశస్త్యాన్ని అది తెలియని అనేకులకు తెలియజెప్పాలి. అందుకు యేసుక్రీస్తుని గూర్చిన సువార్త ప్రకటించుట తప్పనిసరి. అది ప్రభువైన యేసుక్రీస్తును నమ్మిన వారికి ఇచ్చిన ఆజ్ఞగా బైబిల్‌నందు చెప్పబడింది. యేసుక్రీస్తును నమ్మమని చెపుతున్న క్రైస్తవుల మాటలను కొన్ని చోట్ల అడ్డుకొంటున్నారంటే కారణం వారికి వాక్యావగాహన సక్రమంగా లేకపోవుటయే. బైబిల్‌ను ఓ క్రమంలో చదివి సక్రమంగా బోధిస్తే అడ్డుచెప్పే వారెవరు? ఆయన ఘనమైన మాటలు గల బైబిల్ గొప్పతనం చాటాలి. ఎదుటి వారిని కించపరిచి సువార్త చేయుట క్రైస్తవులకు తగదు. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించ మన్న క్రీస్తును క్రైస్తవులే గౌరవించకపోతే క్రీస్తు నెరుగని వారెట్లు గౌరవిస్తారు? ఆలో చించండి!

ప్రపంచంలో ఎవరు పుట్టినా, చనిపోయినా, ఏదైనా సాధించినా, మరేదైనా చేస్తామని ప్రకటించినా ఒక తేదీ వ్రాయాలి. దేశాల మధ్య ఒడంబడికలు జరగాలన్నా తేదీ వాడాలి. ఏమి చేయాలన్నా 'క్రీస్తు శకం' పాటించాలి. లేకపోతే అంతా గలిబిలే. ఇది కాదనలేని నిజం. యేసుక్రీస్తు పుట్టకముందు గడిచిన సంవత్సరాలను బి.సి. అని లెక్కిస్తున్నాం. ఆయన పుట్టిన తరువాత నుండి ఎ.డి. అని లెక్కిస్తున్నాం, వ్రాస్తున్నాం. ఆయన పుట్టి నేటికి 2009 సంవత్సరాలు అయినట్లు చరిత్ర సాక్ష్యం. మనం అనుదినం వ్రాస్తున్న క్రీ.శ. 2009 మన కళ్లెదుట సాక్ష్య మిస్తుండగా క్రీస్తును ఎవరు కాదనగలరు. నాటి నుండి నేటి వరకు ఆయన స్థాపించిన ప్రేమ సామ్రాజ్యం వర్ధిల్లుతునే వుంది. దానికి అంతం లేదు.ఆయన ప్రేమ సామ్రాజ్యం పెరిగేదే కాని తరిగేది కాదు. ఆయన ప్రేమతో లోకాన్ని జయించారు. అదే ప్రేమను మనకును పంచారు. అనేకులకు పంచమనే బాధ్యతను క్రైస్తవులమైన మనపై పెట్టారు. అది సక్రమంగా నిర్వర్తిస్తే మన బ్రతుకు కాలం ధన్యమైనట్లే. ప్రియులారా ఆయన ఎల్లవేళలా మనకు తోడై మనలో వుండి నడిపిస్తారు. ఆయన ఈ లోకాన్ని ప్రత్యక్షంగా బైబిలు ద్వారా, పరోక్షంగా సంవత్సరాల లెక్కల ద్వారా ప్రపంచాన్ని ప్రేమతో శాసిస్తున్నారు, పాలిస్తున్నారు. ఆయన రాజ్యం ఈ లోకమా? ఈ లోకాన్ని ఆయన కోరుకున్నారా? లేదు ప్రియులారా. ఆయన ఈ రాజ్యభోగాలను కోరలేదు. మానవుల పాప ప్రాయశ్చిత్తం తన రక్తం చిందించుటకు వచ్చిన దేవుని కుమారుడని ప్రతి వారు నమ్మేట్లు మనం ప్రకటించాలి. అందుకు అనుగుణమైన ఆచరణీయమైన జీవితం జీవించాలి. ఆ జీవితంలో అందరూ క్రీస్తును చూడగలగాలి. అప్పుడే మన జన్మకు ఒక అర్థం, పరమార్థం ఉంటుంది. ఆయన మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నవారమౌతాం. యేసుక్రీస్తు రాజ్యాలు స్థాపించుటకు, యుద్ధాలు చేయుటకు మత బేధాలు పుట్టించుటకు రాలేదని మనం ఘంటాపథంగా చెప్పాలి. అందుకు సంబంధించి బైబిల్లో యేసు పలికిన మాటగా వ్రాయబడిన లేఖనాన్ని చదవండి.

**"అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా ఒకని మీ మతములో కలపుకొనుటకు మీరు సముద్రమును భూమిని సంచరింతురు. అతడు కలిసినపుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు" ★**

ఆయన బ్రతుకుకాలంలోనే మత మార్పిడులను వ్యతిరేకించారు. ఆయనను ప్రకటించే శిష్యులు కూడా మతాలు మారమని చెప్పరు. ఆయన తన ప్రేమతో మానవుల మనస్సులను జయించారు, జయిస్తూనే వుంటారు. ఇంత ఖండితంగా ఆయన ఆ రోజులలో బోధిస్తే ఆయన మత స్థాపకుడెట్లగును. ఆయనే కాదు ప్రపంచ ప్రసిద్ధి చెంది మానవునిచే పూజింప బడుతున్న వారెవరూ మతాలు స్థాపించలేదు. స్థాపించుటకు వచ్చినట్లు వారు చెప్పలేదని నమ్మొచ్చు. యేసుక్రీస్తు రాజ్యం ఎక్కడిదో ఆయన మాటలలోనే చూద్దాం.....

**"యేసు- నా రాజ్యం ఈ లోక సంబంధమైనది కాదు, నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను" ★**

ఆయన మానవులపై కనబరిచిన ప్రేమే ఆయన్ను గూర్చి లోకానికి ప్రకటించుటకు మమ్మల్ని పురిగొల్పుతోంది. ప్రేమతో ప్రపంచాన్ని జయించినట్లు మనకున్న ప్రత్యక్ష ఉదాహరణే 'యేసుక్రీస్తు'. ఆయన ఎటువంటి యుద్ధం చేయలేదు. యుద్ధాలు చేయకుండా ప్రపంచాధికృత అసాధ్యం అని ఎవరైనా అనుకుంటే వారికి ఇంకో ఉదాహరణే మహాత్మాగాంధీ జీవితం. గాంధీజీ కూడా ఎటువంటి రక్తపాతాలు సృష్టించే యుద్ధాలు చేయకుండానే మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చినవారిలో ప్రథములయ్యారు. అందుకే ఆయనను మన దేశం 'జాతిపిత'గా గుర్తించి గౌరవిస్తుంది. చరిత్రను శోధిస్తే మంచితనంతో అనేకుల జీవితాలను ప్రభావితం చేయువారు ఎందరో కన్పడతారు. వారిలో యేసే అగ్రగణ్యు డనుట అతిశయోక్తి కాదు సుమా!

**విజయనగరం**


## పాత రూపం ఇక కనుమరుగు!

# కొత్త రూపంతో.. మరింత మెరుగై.. వెలుగొందు సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ !





రెవ.జోసఫ్ ప్రకాశ్




డా.ఆర్.ఎస్.జాన్



రెవ.ఎం.ఎ.నాయుడు

**నవంబర్ 22-25** వరకు జరిగే సభల నిర్వహణతోబాటు నూతన రూపం ధరించుకుంటోంది విజయనగరంలో ప్రముఖ చర్చి 'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్'. 140 ఏండ్లకు పైబడి చరిత్రగల ఈ సంఘం విజయనగరం జిల్లాలో ప్రభువుకోసం పెక్కు కార్యాలు చేస్తున్న ఏకైక సంఘంగా పేరెన్నికగన్నది. అందుకు సంఘపెద్దలు డా.ఆర్.ఎస్.జాన్, పాస్టర్ రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్, ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు మరియు సంఘంలోనున్న పెద్దలతోబాటు విశ్వాసుల ఐక్యతే కారణం. అవును, వారు ఏకీభవించారు.. సంఘం తరపున ఆశ్చర్యకార్యాలు చేస్తున్నారు. అందుకు రుజువే ప్రారంభోత్సవానికి "వరల్డ్ బాప్టిస్ట్ అలియన్స్" అధ్యక్షులైన "రెవ.ఎన్.పాల్ మిస్త్రా" రాక! మన దేశానికి మొదటిసారి వస్తున్నారాయన. ఆయన్ని రప్పించిన సంఘంగా 'సిమ్స్' ఉండటం వారికెంతో గర్వకారణం అంటున్నారు బాప్టిస్టులు. అలాగే 'సౌత్ ఇండియా బాప్టిస్ట్ కన్వెన్షన్" ను కూడా ఆనాడక్కడ జరుపుతున్నారు. దీనికీ 'సిమ్స్' సంఘమే ఆది అయింది. ప్రారంభోత్సవానికై అందరూ ఎదురు చూస్తున్నారు. ఇకపై సిమ్స్ సంఘం కొత్త రూపంతో కనబడనుంది. ఇది కేవలం సంఘస్తుల స్వయం సమృద్ధివల్లే సాధ్యమైందన్నది విజయనగరం జిల్లా క్రైస్తవుల సాక్ష్యం.

# ప్రసన్నబాబు కు బెయిల్!



రెసిడెన్సియల్ బైబిల్ ఓపెన్ యూనివర్సిటి డైరెక్టర్ లాజరస్ ప్రసన్నబాబు అక్టోబర్ నెల 21వ తేదీన బెయిల్ పై విడుదలయ్యారు. విజయనగరంలో బెయిల్ లభించకపోవడం వలన హైకోర్టు లో బెయిల్‌కై ప్రయత్నించారు. హైకోర్టులో బెయిల్ మంజూరవడం వల్ల సుమారు 48 రోజుల జైలు జీవితానికి తాత్కాలిక తెరపడి బాహ్య ప్రపంచంలోకి అడుగిడారు లాజరస్ ప్రసన్నబాబు అని ఆయన్నెరిగినవారు చెప్పుకొంటున్నారు. దీనిపై రకరకాల స్పందనలు వినిపి స్తున్నాయి. ఎవరి వాదనలు ఎలా ఉంటాయో, తుదకు ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!

## కష్టం.. నష్టం జరిగిన రోజున

# కృతజ్ఞతా కూటమి

- **విశాఖలో ఓ ఆటో డ్రైవర్ దంపతుల ఇంట జరిగింది**
- **శ్రమల్లో దేవుని మహిమపరచుట ఎన్నదగినది.. ఆలోచించ దగినది.**

**నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వాని విడిపించును ★**

పై దేవుని మాట బ్రదర్ శివ సిస్టర్ కనక దంపతుల్లోనూ నెరవేరిందన్నందుకు రుజువే ఈ కూటమి!

**వి**శ్వాసుల్లో పెళ్లి, పుట్టిన, తదితర మేలుకరమైనట్లు అనిపించే రోజుల్లోనే తమ ఇంట కూటములు ఏర్పాటు చేసుకొంటారన్నది అందరూ ఎరిగిందే! అందుకు పాస్టర్ల బోధ ఒక కారణమైతే.. విశ్వాసులు కాకమునుపు తాము జరుపుకున్న కార్యక్రమాలూ విశ్వాసుల్ని అలా నడుపుతుంటాయన్నది వింటున్నాం. అందుకు భిన్నంగా తమ కుమార్తెకు యాక్సిడెంట్ అయి, కాలు విరిగిన రోజున వారా కార్యక్రమాన్ని జరిపారు. యాక్సిడెంట్ వల్ల తమ కుమార్తె కాళ్లకు ఎటువంటి నష్టం జరగలేదని వారు సంతోషంగా తెలిపారు. వారి కుమార్తె కాళ్లకు ఇప్పటికి రెండు సార్లు యాక్సిడెంట్ జరిగింది. రాడ్ కూడా వేయబడింది. అయినా, యేసుప్రభువు మహా కృపతో తమ కుమార్తెను కాపాడారన్న కృతజ్ఞతతో గత సంవత్సరం యాక్సిడెంట్ జరిగిన రోజుని ఈ సంవత్సరం గుర్తుచేసుకొని, రక్షించిన ప్రభువుని బట్టి కూటమి ఏర్పాటు చేసారు. ఇలాంటి సందర్భంలో కూటమి ఏర్పాటు చేయుటను గురించి సాధారణంగా ఎక్కడా వినలేము.. కనలేము అని విశ్వాసులు, పాస్టర్లు చెప్పుకున్నారు.

ఆటోవేస్తూ జీవనం గడిపే బ్రదర్ శివ, సిస్టర్ కనక దంపతులు ఇలా కూటమి జరిపి ఎందరికో ఓ మాదిరి చూపారని చెప్పుకున్నారక్కడ. కష్టం.. నష్టం జరిగిన రోజున.. యేసు తమకు చేసిన మేలును వారు గుర్తించిన విధానం ఎన్నదగిందన్న సాక్ష్యం వినబడిందక్కడ. వారి పాస్టర్ ప్రసాద్ దంపతులు పెద్దలుగా నిలబడి వాక్యమందిచారు. బ్రదర్ సామ్యూల్ రాజు శుభాకాంక్షలందించారు. 'క్రైస్తవనాడు' ఎడిటర్ దంపతులు చెప్పిందాన్నిబట్టి వారు తమకు జరిగిన నష్టాన్ని, కష్టాన్ని మరచేట్లు కృతజ్ఞతా కూటమిని ఆ దినాన ఏర్పాటు చేసారని ఆ దంపతులు చెప్పారు. ఇటువంటి వారి గురించి ప్రార్థించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





దీవిస్తున్న పాస్టర్ రెవ.ప్రసాద్, శుభాకాంక్షలు అందిస్తున్న బ్రదర్ సామ్యూల్ రాజు



దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్న బ్రదర్ శివ, సిస్టర్ కనక దంపతులు మరియు వారి పిల్లలు. వారి వెనుక సంఘకాపరి రెవ.ప్రసాద్

**'క్రైస్తవనాడు' పేపరు 11వ, సంవత్సరంలో ప్రవేశించిన సందర్భాన మాకు అందిన మరికొన్ని శుభాకాంక్షలు నవంబర్ నెలలో..!**

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# నిత్యకృత్యం

ప్రతివారి జీవితాన నిత్యకృత్యంగా ఏదో ఓ పని ఉండకమానదు. దాన్ని చేయకా మానరు. అది భక్తి కోసమైనా లేక భుక్తి కోసమైనా కావొచ్చు. దేనికోసమైనా నిత్యకృత్యంగా చేసేదాంట్లో ఎంతో నిజాయితీ చూపాలి. నిబద్ధత కలిగుండాలి. లేకుంటే రాణించదు. ఎవరైనా తాము నిత్యకృత్యంగా చేసేదాంట్లో నిజాయితీ,నిబద్ధతల్లేకుంటే అంతకంతకూ తమ ఉనికిని కొల్పోతారు. ఉంటే దినదిన ప్రవర్ధమానులగుట ఖాయం. భుక్తి కోసం చేసే నిత్యకృత్యాలు తామున్న ప్రాంతంలోనే తమకు ఓ మంచి గుర్తింపు నివ్వొచ్చు... లేదా మరిన్ని ప్రాంతాల్లోనూ గుర్తింపు నివ్వచ్చు. అదే తమ చుట్టూ ఉన్న 'ప్రజలకోసం' తమకున్న పరిధిలోనే ఉపకారులుగా ఉండుట కూడా నిత్యకృత్యాల్లో ఒకటిగా చేసుకొన్నవారు అంతకంతకూ ప్రాంతాలను దాటే కీర్తిని పొందుతారు. ఆధ్యాత్మికంగానైతే దైవచింతనే నిత్యకృత్యంగా గలవారికి తమ బ్రతుకులో సమాధానం ఉంటుంది. అందర్నీ సమభావంతో చూచుట అలవాటై తుదకు తమకున్నదేదైనా దైవ ప్రాసాదితమైనదని, దానిపై సర్వులకూ హక్కున్నదన్న 'నిత్యసత్యాన్ని' గుర్తించగలుగుతారు. తద్వారా తమకున్నదాన్ని, సమకూడుతున్న దాన్ని తమ కోసంగాక ప్రాంతాల పరిధులను దాటే విధంగా వాడుట నిత్యకృత్యంగా చేసుకుంటారు. తద్వారా తమ సేవా తత్పరత లోకానికి చూపుతారు. తోటి వారందరికి సహకారులై విశ్వవ్యాప్త కీర్తి పొందుతారు. 'అందరికి' మార్గదర్శులౌతారు. దైవత్వం యొక్క సర్వపరిపూర్ణతను లోకానికి స్పష్టంగా చూపగలరు. అదే ఆస్తులు పోగేసుకొనుట నిత్యకృత్యంగా చేసుకుంటున్న వారు దైవత్వాన్నే కాదుగాని కడకు మానవత్వాన్ని కూడా తమ బతుకుల్లో చూపలేరు. తర్వాతి వారికి ఆశాంతినే మిగిల్చిపోతారన్నది నగ్నసత్యం. ఉన్నంతలోనే చుట్టూ ఉన్న అక్కరగలవారికి సహకరించుట 'నిత్యకృత్యంగా' తమ బతుకుల్లో చూపేవారే ధన్యులు, దేవునికిష్టులు.

ఒక్కొక్క మనుష్యుడు తన వివేకముకొలది పొగడబడును ★

(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తిము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం



బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు

**మీ దేశమునకు వర్షము, అనగా తొలకరివానను, కడవరివానను దాని దాని కాలమున కురిపించెదను. అందువలన నీవు 'నీ' ధాన్యమును, 'నీ' ద్రాక్షారసమును 'నీ' నూనెను కూర్చుకుందువు. మరియు 'నీవు' తిని తృప్తి పొందునట్లు 'నీ' పశువుల 'నీ' చేలయందు గడ్డి మొలిపించెదను.** ★

భూమి బహుగా ఫలించి మానవజాతి మనుగడ సాగాలంటే ఎలా జీవించాలో దేవుని మాటలలో మునుపటి 'క్రైస్తవనాడు'లో చూసారు. దేవుడు తన పిల్లలైన మనకోసం, మనుగడకోసం బహుజాగ్రత్తలు తీసుకున్నట్లు బైబిలునందున్న అనేక వచనాలు ధ్యానించుట వలన తెలుస్తూ మనల్ని అబ్బురపరుస్తుంటాయి. ఎందుకు దేవునికి మనపై అంత ప్రేమ? ఆయన మనందరికి తండ్రి కాబట్టి. దేవుని ఆజ్ఞలు ధ్యానిస్తూ మన బ్రతుకులు పండించుకుంటే మన బ్రతుకులెలా ఆనందంగా సాగుతాయో లేఖనంలో చూశారు. ఆ లేఖనంలో 'నీ' ధాన్యము, 'నీ' ద్రాక్షారసము, 'నీ' నూనె, 'నీవు' తిని తృప్తి పొందుదువు. 'నీ' చేలయందు, 'నీ' పశువులకు గడ్డి మొలిపించెదనని వ్రాయబడింది. ఎంత గొప్ప ఆశీర్వాదం దేవుడు మనకు ఇస్తున్నారు. పొందుటకు ఇష్టపడువారే ఆయన పిల్లలు. పై లేఖనంలో అంతటా 'నీ' అని వ్రాయబడింది. అనగా మనదైనదాన్నే మనం అనుభవించాలి. పరుల భూమి, పంట కాకూడదని దేవుని వాక్యం చెప్తుంది. మన ఆలోచనలు కూడా 'మా' అన్నమే మేము తిందుము, 'మా' వస్త్రాలే మేము కట్టుకొందుము. 'నీ పేరు' (దేవుని) పెట్టి మా నిందలు తీసివేయుమని దేవునితో చెప్పువారికి ఆయన ఆశీర్వాదం బహువేగంగా లభించునని తెలుస్తుంది. నేటి దినాలలో ఎందరు పై విధంగా సొంత వాటినే అనుభవిస్తున్నారు. ఇతరుల సొమ్మును ఆస్తులను ఎలాగైనా తమ వాటిగా చేసుకొనుటకు ఇష్టపడువారు అనేక చోట్ల కనబడ్తుంటారు. అందువల్లే సమాజంలో శాంతి భద్రతలు కరువగుచున్నాయని మనకు తెలుసు. దేవుని మాటలయందు భయభక్తులతో జీవిస్తే భూమిపై మన బ్రతుకుకాలమంతా సుఖసంతోషాలకు లోటేం వుంటుంది! మనమలా జీవిస్తే భూమి తన ఫలాన్ని మనకు తప్పక ఇస్తుందని దేవుని వాక్యం చెప్తుంది. దేవుని ఆజ్ఞను తూ.చ. తప్పకుండా భూమి తన చుట్టూ తాను తిరుగుటలో కాని, సూర్యునిచుట్టూ తిరుగుటలో కాని, ఎక్కడా క్రమం తప్పినట్లు లేదు. దేవుని ఆజ్ఞను పాటిస్తూ భూమి దేవుని ఘనంగా స్తుతిస్తుంది. మరి మనమో? ప్రతిక్షణం దేవుని ఆజ్ఞలను మీరుతూనే ఉంటున్నామేమో! అందును బట్టియే మానవ జీవితాలలో అశాంతి పెరుగుతుందేమో? మనల్ని మనమే లేఖనం ప్రకారం పరీక్షించుకుంటూ సరిచేసుకుందాం. భూమి దేవుని ఆజ్ఞను పాటిస్తున్నట్లు తద్వారా దేవుని ఆశీర్వాదాలు పొందుచున్నట్లు లేఖన భాగంలో చూద్దామా...

**ఎట్లనగా, భూమి తనమీద తరచుగా కురియు వర్షమును త్రాగి యెవరి కొరకు (మనకొరకే) వ్యవసాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును.** ★

పై లేఖనం చదివారుగా.. ఎంతో ఆశ్చర్యం కలిగించుట లేదా? ఆలోచించండి! ఎందుకు భూమికి అంత శ్రద్ధ మనపై అన్పిస్తుంది కదూ. శ్రద్ధ భూమిది కాదు ప్రియులారా, మనందరి తండ్రియైన దేవాది దేవునిది. ఆయనకు మనపై ఉన్న అపార ప్రేమకు పరాకాష్ఠే పై అక్షరసత్యం. కాదనగల ఆధ్యాత్మిక వాదులెవరు? ఉండబోరు సుమా!

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

**తల్లిదండ్రుల పేరుతో లేక తమ సంస్థల పేరులతోనైనా చేసేది దేవుని సేవా? ఎన్నటికీ కాదు.. కానేరదు! – బ్రదర్ వైకెయార్ రచన దేవుని వాక్యానుసారంగా... తదుపరి 'క్రైస్తవనాడు' ల్లో.**




# విదేశాలు వెళ్లేది అడుక్కోడానికా? వేసవి విడిదికా? దేవుని సేవ జరిగించుటకా?

మనలో అనేకులు సేవంటూ బయల్దేరుతున్నారు. వీరు చేసేది సేవా? అంటే కాదనే చెప్పగలం. తన కుమారుడైన యేసుక్రీస్తు లోకం కోసం చేసిన కార్యాలను తండ్రియైన దేవుడు ప్రకటించమన్నారు. ఆ ప్రకటనను నమ్మినవారే గాక పరీక్షించి నమ్మినవారు కూడా ఆయనయందు విశ్వాస ముంచుతారు. ఆ విశ్వాసమే వారికి రక్షణ ఇస్తుందన్నది బైబిలు ద్వారా లోకానికి దేవుడిస్తున్న భరోసా. అది నమ్ముట, నమ్మకపోవుటన్నది వారి వారి ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. అందు బలవంతమేమి లేదు. దాన్ని నమ్మి క్రైస్తవులమైన మనలో అనేకులు విదేశీయులపై ఆధారపడి వారిచ్చే డబ్బులతో ఇక్కడ సేవలంటూ అనేక విధాలుగా ప్రవర్తిస్తున్నారు. వారిచ్చే డబ్బులతో అనాథలను, విధవరాండ్రను, వృద్ధులను, రోగులను, విద్యార్థులను ఆదుకొంటామంటుంటారు. అందుకు అవసరమయ్యే ప్రభుత్వ అనుమతులు పొందుతారు. అయితే ఇక్కడే ఓ తిరకాసుంది! అదేదనగా విదేశీయులను అడుక్కొని ఇక్కడ సేవ చేయాలని దేవుడు ఎక్కడా చెప్పలేదు. అసలు సేవచేయాలన్నవారు ఇతరుల సొమ్ముతో సేవ చేయుట ఎంత వరకు సమంజసం? ఆలోచించాలి. అనేకరకాల హెూమ్‌ల పేరట అట్టివారు అడుక్కొంటున్నది వారి విలాసాల కొరకేనన్నది సుస్పష్టం. అది వారి జీవితాలు, వాటి యందు అగుపర్చే దర్పాలు చూస్తే ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. వారు అనుభవిస్తున్న ఇప్పటి విలాసవంత జీవితం వారి పాతబ్రతుకులో చేసిన వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల వల్ల అసాధ్యం. ఈ విషయాన్ని విదేశాల్లో అడుక్కొనే వారి జీవితాలు లోకానికి చెప్పకనే చెబుతాయి. విదేశీయులు క్రీస్తు పరిచర్యచేస్తారన్న నమ్మకంతో వారి కష్టార్జితాన్ని ఎంతో ఇష్టంగా వీరికి ఇస్తారు. వీరు దాన్ని దోచేస్తూ ఇదివరకెప్పుడు తమ బ్రతుకుల్లో లేని, చూడని విలాసవంత వస్తువాహనాదులు, ఎకరాలకు ఎకరాలు భూములు కొంటూ 'తమకిష్టమైనపేర్లు' వాటికి పెట్టుట దేవుని మోసగించుట కాదా? దేవుని ఎవరూ మోసగించలేరన్నది వీరు ఎరిగినా పెడచెవిన పెడుతూ శాపగ్రస్తులవుతున్నారు. ఆ శాపమే వారిలోను, వారి కుటుంబస్థుల్లోను స్పష్టంగా కనబడుతుంటుంది. తద్వారా వారు తమ కుటుంబసాక్ష్యలు పోగొట్టు కుంటున్నారు. బ్రతుకులను చిద్రం చేసుకుంటున్నారు. 'కోటీశ్వరులు' అనిపించు కోగలుగుతున్నారే గాని 'తోటి వారికి సహకారులు' అనిపించు కోలేకపోతున్నారు. విదేశాలనుంచి సొమ్ములొస్తున్నా వీరు ఎవరికి సహకరించరు బ్రదర్ అంటున్న అనేకమంది కాపర్లు, విశ్వాసులు తెలుసుకోవాల్సింది ఒకటుంది. అదేదనగా 'ఇతరులను అడుకున్నవాడు మరొకరికి సహకరించలేడు'. ఎందుకంటే వాటిని మరలా పొందాలంటే అడుక్కోవాలికదా! అందువల్లే ఏ అడుకున్నవాడూ ఇతరులకు సహాయం చేయడు. అదే కష్టించి సంపాదించినవారు అనూహ్యంగా ఇతరులకు సహాయసహకారాలందిస్తారు. ఎందుకంటే వారు సహకరించి ఇచ్చింది మరలా కష్టించి సంపాదించుకోగలరు కాబట్టి. సేవంటూ విదేశీయుల్ని, స్వదేశీయుల్ని అడుక్కొనే వారిని నమ్మకండి... మీ దరి జేరనీయకండి, వారు మిమ్మల్ని చూపి, ఇంతమంది మా వెనుకున్నారని చెబుతూ విదేశీ స్వదేశీయుల దగ్గర దండుకొంటారు. అందుకోసం వీరు ఎండాకాలంలో మాత్రమే విదేశాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఇక్కడ ఎండలెక్కువ గదా! విదేశీసొమ్ములు బీదలకు సహకరించేందుకు, తద్వారా క్రీస్తుప్రేమను లోకానికి కన్పరచేందుకు వినియోగించాలనే వారు ఇస్తారు. అది మరచి విలాసాలకు, హెూదాలను వెలగబెట్టేందుకు వాడేవారిని ఏమనాలో మీరే చెప్పండి అని నేనంటే, కొందరు సహెూదరులు వారిని క్రీస్తు ద్రోహులు అంటున్నారు. అందువల్లే ముష్టితో సంపాదించిన డబ్బువారికెంతున్నా వారున్న ప్రాంతంలో వారికి విలువే ఉండదు. "విలువే లేని వాడు సిలువ వేయబడిన యేసుని" ఏం ప్రకటించగలడు? ఒకవేళ ప్రకటించినా నమ్మేదెవరు? అంటున్నారు. ఇది అందరూ ఆలోచించాల్సిందే.

# సత్యమేంటో తెలిపేందుకు... 'క్రైస్తవనాడు' వెరవదు!

**❑ అజ్ఞానులను చూచి 'క్రైస్తవనాడు' వెరువదు ❑ దైవజ్ఞానులను, లోకజ్ఞానులను గౌరవిస్తుంది ❑ అనవసరంగా ఎవరిపై నింద వేయదు.. నేరం మోపదు. ❑ దేవుని గూర్చి 'సత్యమే' చెబుతుంది. లోకాన్ని గూర్చి 'నిజమే' చెబుతుందన్న పాఠకుల నమ్మకాన్ని ఎన్నడూ పోగొట్టుకోదు.**

దేవుని వాక్యమే సత్యము అన్న బైబిలే నీ (దేవుని) వాక్య సారాంశమే సత్యము అన్నది. వాక్యపు విశ్లేషణ చేసేందుకు లోకజ్ఞానమే చాలదు. దైవాత్మ తోడుండాలి. అనుభవజ్ఞానము కలిగుండాలి. అందుకు తగ్గ జీవితమూ ఉండాలి. లేకుంటే ఆ వాక్యము విన్న వారిలో ఫలించదు. చెట్టు తానో పేరున మనచే పిలవబడుచూ అందుకు తగ్గ ఫలాలనిస్తుంది. అందు విత్తనాలెన్నో ఉండి, అవీ అందుకు సంబంధించిన చెట్లుగా పెరిగి పెద్దవై అదేరీతిన ఫలిస్తాయి. లోకంలో ఓ చెట్టే అలా ఉంటే పరలోకవారసులమని చెప్పుకొనే మనమెలా ఉండాలి? ఆలోచించాలి! అందువల్ల మనం వాక్యసారాంశాన్ని బ్రతుకున చూపగలిగితే మనచే చెప్పబడిన ప్రతి దైవవాక్య వివరణా ఫలిస్తుంది. అనేకులను మారుస్తుంది. మరనేకులను ఆలోచింపజేస్తుంది. దేవుడు మన నుంచి కోరేదదే సుమా!

'క్రైస్తవనాడు' సత్యమేంటో తెలిపేందుకు వెరవదు. అలాగే పెద్ద పెద్ద బోధకులని పిలవబడేవారు చెప్పింది అసత్యమని ఎరిగితే ఖండించుటకు వెనుదీయదు. సత్యమేంటో పాఠకులకు నిర్ద్వంద్వంగా తెలుపుతుంది. అందు తన మన తేడాలుండవు. అసత్యముతో పబ్బంగడుపుతు లోకాన్ని దాని ఆశల్ని సంపాదిస్తూ నెరవేర్చుకొంటున్న వారిని తన రచనలతో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. సరిచేసుకోమని చెబుతుంది. అందుక్కారణం.... దేవుని వాక్యము అసత్యముగా ప్రజలకు చేరితే, అది నమ్మిన అనేకులు నరకానికి చేరుతారన్న బైబిలు సారాంశమే మాచే అలా చేయిస్తుంది. **సరిచేసుకొనుటే క్రైస్తవలక్షణం.** అలా సరి చేసుకున్న వారెం దరోగలరు. వారిని బట్టి దేవునికి స్తోత్రములు చెబుతున్నాం. వారికి అభినందనలూ తెలుపుతున్నాం. అంతేగాని వారి పంచనజేరి నరలోకంలో అదీ ఇదీ సంపాదించేద్దామన్న లోకాశలు మాకులేవు. తద్వారా మా పబ్బం గడుపుకోవాలన్న 'దురాశ' అంతకంటే లేదు. మాకున్నదల్లా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు వివరించుటే. అంతకుముందే అందుకనుగుణంగా మా బ్రతుకులను క్రీస్తులో మలచుకొనుటకు ప్రయత్నించుట. ఇలా అందరూ చేయాలన్నది వాక్యాన్నెరిగినవారి హితవు. అలా చేసేవారందరికి నిరంతరం దేవుడు సహాయం లభిస్తుందన్నది నిర్వివాదం. అట్టి దేవున్నే మనం కలిగున్నాం. వాక్య సారాంశాన్ని ఉన్నదున్నట్లు తెలుపుతూ 'క్రైస్తవనాడు' చేస్తున్న పోరాటానికి తొలినాళ్లనుంచీ తమ ఆశీర్వాదాలతో తగిన విధంగా బలపరుస్తూ సహకరిస్తున్న మన తండ్రియైన దేవునికి, ఆయన ప్రియకుమారుడు మన రక్షకుడైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. మీ ప్రార్థనా సహకారాలూ దానికి తోడై మమ్మల్ని ప్రోత్సహిస్తున్నాయి. 'క్రైస్తవనాడు'కు తద్వారా మాకు, పాఠకులైన మీకు అట్టి ఆశీర్వాదాలు పొందుటకు కారణభూతుడు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. అందుకు 'దేవునికి స్తోత్రము'

-బ్రదర్ వైకెయార్.

# మనం 'చచ్చే' ఈ లోకమే ఇంతందంగా ఉంటే... ఆపై 'ఇచ్చే' ఆ లోకం ఇంకెంత బాగుంటుందో!

**ఆలోచించండి... అవగాహన చేసుకోండి! 'దేవునికి స్తోత్రము' చెప్పకమానరు.**

మనం 'చచ్చే లోకాన్నే ఇంత రమణీయంగా దృశ్యకావ్యంగా, హృదయానందకరంగా, మన జీవనానికి అనుకూలంగా దేవుడు సిద్ధపరిచారని బైబిల్‌బట్టి తెలుసుకుంటున్నాం. అలాగే మన మరణాంతరం కూడా మనం నిత్యం జీవించేందుకు 'ఇచ్చే లోకం మరెంత బాగుంటుందో వర్ణింపగలమా?! వర్ణించలేము. కాని దేవుడు మనపై ప్రేమతో దాన్ని అక్షరరూపంగా బైబిల్‌ద్వారా తెలిపారు. అది చదివి మరణాంతరం మనకిచ్చేందుకు దేవుడు సిద్ధపరచిన ఆ లోకాన్ని గూర్చి అవగాహన చేసుకొనేందుకే బైబిల్లో 'ప్రకటన గ్రంథంలో' వ్రాయించారు. అట్టి 'దేవునికి స్తోత్రము'

– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

# తండ్రికి ఇష్టమైన కార్యము


బిషప్.ఎం.ఎ.పాల్

"అయినను నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక!" - యేసుక్రీస్తు

ఇహలోక ఆశలను తీర్చుకోవాలని తీవ్రమైన వాంఛకంటే ఆత్మ సంబంధమైన నిత్యత్వమును గూర్చిన హృదయవాంఛ దైవచిత్తమును నెరవేర్చును. అంతేకాక దేవుని సంఘమునకు క్షేమాభివృద్ధిని కలుగజేయును. కాబట్టి నీవు ఈ లోకంలో చేసే ప్రతివిధమైన కార్యం నిత్యత్వంలో ప్రతిధ్వనిస్తుంది. యేసుక్రీస్తు ప్రభువు దేవుని చిత్తమును నెరవేర్చుటకు మాత్రమే తన భౌతిక జీవితమును కొనసాగించి యున్నాడు. " నా దేవా, నీ చిత్తం నెరవేర్చుట నాకు సంతోషము" కీర్తనలు 40:8.

యేసు " ఆయన (తండ్రికి) ఇష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును కనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని" చెప్పెను. తండ్రి ఏమి మాట్లాడుచున్నాడో కుమారుడు కూడా అవే మాట్లాడియున్నాడు. తండ్రి ఏమి చేయుట చూచుచున్నాడో, కుమారుడు కూడా అదే చేసి యున్నాడు. యేసుక్రీస్తు ప్రభువు ఎల్లప్పుడూ తండ్రి సన్నిధికి వెళ్లి ప్రార్థన చేసి ఆయన హృదయమును, ఆయన ఆశయాలను, తెలుసుకొని కేవలం తండ్రి చిత్తప్రకారం చేయుటకే జీవించియన్నాడు. ఆహారం కంటే దేవుని చిత్తమే ప్రాముఖ్యమని యేసుక్రీస్తు ప్రభువు ఉద్ఘాటించియున్నాడు. యేసు వారిని (శిష్యులను) చూచి - "నన్ను పంపినవాని చిత్తమును నెరవేర్చుటకు ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది" అని యోహాను 4:34లో సెలవిచ్చియున్నాడు. యేసుక్రీస్తు ప్రభువును వెంట ఉండి వెంబడించుచున్న శిష్యులు ఆయనను గూర్చి దేవుని యింటిని గూర్చిన ఆసక్తి ఆయనను భక్షించుచున్నదని సాక్షమిచ్చియున్నాడు. ఆయన శిష్యులు - నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించునని వ్రాయబడినట్లు జ్ఞాపకం చేసికొనిరి. యోహాను 2:17.


యేసుక్రీస్తు ప్రభువు ఆత్మ, ప్రాణ, శరీర విషయములలో ముమ్మాటికి తండ్రిని ప్రతిబింబించి యున్నాడు. నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు. తండ్రియందు నేనును, నాయందు తండ్రియు యున్నాము. తండ్రి నాయందు నివ సించుచు తన క్రియలు చేయుచున్నాడు అని ఫిలిప్పుతో స్పష్టంగా, ధైర్యంగా చెప్పగలిగారు. నన్ను పంపినవాని చిత్తప్రకారము చేయ గోరుదును గాని, నా యిష్టప్రకారము చేయగోరను. ఇది యేసుక్రీస్తు యొక్క సాక్ష్యము. ఆయన రక్షించిన బిడ్డలముగా మనము కూడా మన సొంత ఆశలు నెరవేర్చుటకు జీవించకూడదు. ప్రతి విషయములోను ప్రతి సందర్భములోను దేవుని చిత్తమును గ్రహించుకొని ఆ ప్రకారము జీవించబద్ధులమై యున్నాము. అపోస్తలుడైన పౌలు ఈ సత్యమును బాగుగా గ్రహించి, ఈ విధముగా తెలియజేసి యున్నాడు. "నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరం ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇది యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవి చేయనిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపించబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైన వారుకారు. శరీరకార్యములు స్పష్టమై యున్నవి. అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, వ్యభిచారం, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలగునవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యము స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను" (గలతీ 5:16-21).

"క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోను, దురాశలతోను సిలువ వేసియున్నారు" (గలతీ 5:24).

అంతేగాక "శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను (నశించిపోయే) పంట కోయును. ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును" అని గలతీ సంఘమునకు హెచ్చరిక చేయుచున్నాడు (గలతీ 6:8).

దేవుని చిత్తమును కేవలము ప్రార్థన ద్వారాను, పరిశుద్ధ దైవలేఖనములను క్రమపద్ధతిలో అనుదిన పఠనము చేయుటవలనను తెలిసికొనగలము. పరిశుద్ధాత్మ సహాయం లేనిదే మనము దేవుని హృదయవాంఛలను నెరవేర్చలేము. దావీదునుగూర్చి ప్రభువు - నేను యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని అతడు నా ఇష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశ్యములన్నియు నెరవేర్చునని సాక్ష్యమిచ్చినట్లు మనలను గూర్చి కూడా సాక్ష్యమియ్యగలడా? దినములు చెడ్డవి గనుక సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందునిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తము ఏమిటో గ్రహించుకొనుడి. ఆత్మపూర్ణులై యుండుడి. ఎల్లప్పుడు సంతోషముగా ఉండుడి. ఎడతెగక ప్రార్థన చేయుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక పరిశుద్ధతయందును, ఘనతయందును తనతన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది ఎరిగియుండుటయే దేవుని చిత్తము. పరిశుద్ధులగుటకే దేవుడుమనలను పిలచెను గాని, అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు. ఈ విషయములను ఉపేక్షించువాడు మనుష్యుని ఉపేక్షింపడు గాని మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే ఉపేక్షించుచున్నాడు. క్రీస్తు శరీరమునందు శ్రమపడెను గనుక మీరును అట్టిమనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీరవిషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలమందు ఇకమీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక దేవునికి ఇష్టానుసారముగా నడచుకొనునట్లు పాపముతో జోలి ఇకనేమియు లేకయుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితోకూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు (దేవునికియ్యవలసిన స్థానమును మనుష్యులకు గాని, డబ్బుకి గాని, వస్తువులకు గాని ఇచ్చుటయే ఆత్మసంబంధమైన విగ్రహారాధన) మొదలైనవాటియందు నడచుకొనుచు, అన్యజనుల ఇష్టం నెరవేర్చు చుండుటకు గతించిన కాలమే చాలును. మనలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? మన అవయవములలో పోరాడు మన భోగేచ్ఛలనుండియే గదా! మనం మేలు ఆశించుచున్నాముగాని మనకు దొరకుటలేదు. మన భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో దేవునిని ప్రార్థించినట్లయితే మనకేమియు దొరుకదు. మనలో జారత్వమేగాని, ఏ విధమైన అపవిత్రతయేగాని, లోభత్వమేగాని (పిసినితనం) వీటిపేరైననూ ఎత్తకూడదు. ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతవచనమే మనము పలుకవలెను గాని, బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్ఛరింపకూడదు. ఇవి మనకు తగదు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైనను, లోభియైనను, క్రీస్తుయొక్కయు, దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మనకు నిశ్చయముగా తెలుసు. మనము పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నాము. మనము మన సొత్తుకాదు. విలువపెట్టి కొనబడిన వారము. గనుక మన ఆత్మ ప్రాణదేహములతో ఆయనను మహిమపరచ బద్ధులమైయున్నాము. కనుక ఈలోక ఆశలను నెరవేర్చుటలో శాపము, నష్టము, బాధ కలుగుటతప్ప మరియే ప్రయోజనము లేదు. మనము లోకమునకు, లోకమునకు మనము సిలువవేయబడాలి. ప్రతిదినము మనలను పరీక్షించుకొనుచు, మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు కంటికి కనబడుటకై కాక, క్రీస్తుదాసులమని ఎరిగి దేవుని చిత్తమును మన:పూర్వకముగా జరిగించుచు మనుష్యులకు చేసినట్లుకాక, ప్రభువునకు చేసినట్లే ఇష్టపూర్వకముగా సేవ చేయాలి. వాక్యము చెప్పినట్లు అన్నియు చేయదగినవి కావు అన్న సత్యమును మాటిమాటికి జ్ఞాపకము చేసికోవాలి. అప్పుడు మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగును. యేసుప్రభువువలె నా ఇష్టము కాదు. నీ చిత్తమే సిద్ధించును గాక అని చెప్పగలవారమై యుండవలెను.





※ వెనుజులాలోని ఏంజెల్ ఫాల్స్ నయాగరా జలపాతం కన్నా 20రెట్లు ఎత్తైనది.

※ ప్రపంచంలో జనాభాలో రెండుశాతంమంది ఎర్రజుట్టు వారేనని ఒక అధ్యయనం.


※ ఇశ్రాయేల్ దేశంలో కన్నా అమెరికాలో ఉన్న యూదుల సంఖ్య ఎక్కువ.

※ సుప్రసిద్ధ హాలీవుడ్ నటుడు టామ్‌క్రూయిజ్ అసలు పేరు థామస్ క్రూయిజ్ మాపోదేర్ 4.

※ పన్నెండు తేనెటీగలు తమ జీవితకాలం కష్టపడితే సుమారు ఒక చెంచాడు తేనె సేకరించగలవు.


※ పాప్ రారాజు మైకేల్ జాక్సన్ అభిమాన గాయకుడు జెఫ్రి డేనియల్. 'మూన్‌వాక్' స్టెప్‌ను అతనికి నేర్పింది డేనియలే.

※ కోడికి దంతాలుండవు. కానీ దంతాలనిచ్చే జన్యువు వాటి శరీరాల్లో ఉంటుంది.



※ భూమి ఉపరితలంలో పదోవంతు భాగం ఎప్పుడూ మంచుతో కప్పబడి ఉంటుంది.

※ చైనీయుల్లో అత్యధికులకు తెలిసిన విదేశీ పేర్లు... జీసస్ క్రైస్ట్, రిచర్డ్ నిక్సన్, ఎల్విస్ ప్రెస్లీ.


※ ప్రపంచంలోని ఆవుల్లో దాదాపు 28శాతం మనదేశంలోనే ఉన్నాయి.

※ డిసెంబరు 31, 2009నాటికి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన వారి సంఖ్య 4559.

※ పెయింటింగ్స్ వేయడానికి ఉపయోగించే స్టాండును 'ఈజిల్' అంటారు.

※ ఆసుపత్రిలో పుట్టిన తొలి అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్. అతనికి ముందు ప్రెసిడెంట్లు అందరూ ఇళ్లలోనే పుట్టినవారు.

※ పెయింటింగ్స్ వేయడానికి ఉపయోగించే స్టాండును 'ఈజిల్' అంటారు.

※ ఐస్‌లాండ్‌లో ఒకప్పుడు కుక్కపిల్లని పెంచుకోవడం నేరం.

※ గుర్రాలు తమను ఇష్టంగా చూసుకొనేవారినీ కొట్టేవారిని బాగా గుర్తుపెట్టుకుంటాయి. దశాబ్దాల తర్వాత కనబడినా ఆ వ్యక్తిని మళ్లీ గుర్తుపట్టగలవు.



※ అట్లాంటిక్ మహాసముద్రం వైశాల్యం ప్రతి ఏడాదీ కొన్ని సెంటీమీటర్ల మేర పెరుగుతుంది.

# 'సేవ' చేయాలి.. 'సేవ్' కాదు!

దేవుడిచ్చిన దాన్ని సేవలో వాడాలి.. అనేక కుటుంబాల్ని కట్టాలి. దేవునిలో నడపాలి. దేవుని సేవకోసం వచ్చిన సొమ్మును సేవకై వాడక 'సేవ్' చేసుకోరాదు. అలా చేయుట దేవుని మోసగించుటకు ప్రయత్నించుటే. అట్టి ప్రయత్నాలకు కారణం సాతానే. వాడి వలలో ఎవరూ పడరాదు. ఎందుకంటే దేవున్ని ఎవరూ మోగించలేరు. అలా చేసేవారిపై దైవోగ్రత కుమ్మరించబడి వారి కుటుంబం నాశనమౌతుంది. ఇప్పటికే అలా ఎందరో నశించి'పోయారు'! ఇకపై ఎవరూ అట్టి కోవలో చేరకూడదన్నదే మా అభిలాష. - బ్రదర్ వైకెయార్

## లోకోక్తులు

※ విజయాలు సాధించే వ్యక్తిగా కాదు, విలువలు తెలిసిన వ్యక్తిగా పేరు తెచ్చుకోవడం ముఖ్యం - ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

※ నిజం చెప్పకపోవడం 'అబద్ధం'. అబద్ధాన్ని నిజం చేయాలనుకోవడం 'మోసం'. - త్రివిక్రమ్, సినీ దర్శకరచయిత.

※ సంతృప్తిని మించిన సంపద, దురాశను మించిన దరిద్రం లేనేలేదు. - ఓ చిత్రంలో అక్కినేని

# అనేక క్రైస్తవ ఇండ్లు..
# వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్ - బ్రదర్ వైకెయార్

రాబోవు 'క్రైస్తవనాడు' ల్లో

## అవునా? కాదా?

మా కాపరి ఆదివారం, వీలుంటే శుక్రవారం తప్ప మరెప్పుడూ మాకు కనబడరు. దానిక్కారణం మాకు తెలీదు. అడిగితే ఎవరో పెద్దపెద్ద మిషనరీల యొద్దకు వెళ్తున్నానంటారు. సంఘంలో ఒక్కొక్కర్ని ఒక్కోలా పలకరిస్తుంటారు. బీదలను అసలు పట్టించుకోరు. ప్రసంగాల్లో ధనవంతుల్ని, వారి కుటుంబీకులను కలుపుతూ వారిని పొగడుతూ బోధిస్తుంటారు. బీదల ఊసే ఉండదు. బీదలకు ప్రార్థనావసరతలుంటే కాపరి దగ్గరకెళ్లాలి. అదే అవసరం ధనవంతులైన సంఘస్థులకుంటే మా కాపరే వారింటికి వెళ్తారు. వారిని పొగడుతూ ప్రార్థిస్తారు. ఇట్టి పక్షపాతం ఎవరికీ తగదు! ఏమంటారు?

## యేసు చేసిన, చేయమన్న పరిచర్యలంటే ఇవేనా...?

❑ ఆనాథాశ్రమాల పేరిట విలాసాలు వెలగబెడుతున్న మిషనరీలు! ❑ విధవరాండ్ల పెన్షన్ల పేరిట దండుకుంటున్న వారు! ❑ నూనె అమ్ముతారు కొందరు! ❑ రుమాళ్లు అమ్ముతారు మరికొందరు! ❑ స్వస్థత నేనే ఇస్తానంటాడొకడు! ❑ మా దగ్గరకు రండి మీ దు:ఖదినములు సమాప్తమంటాడింకొకడు! ❑ బీదవాడు మా దగ్గరకొచ్చి ప్రార్థించి బాగుపడ్డాడంటాడొకడు! ❑ ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారని.. ఇలా ఎన్నో దిక్కుమాలిన ఉదాహరణలు చెప్తాడొకడు! ❑ చేతి కర్రలు వదిలించి నడిపించి చూపుతూ బాగుపడ్డాడని చెప్తాడు మరొకడు! ఇలా ఎన్నో రకాలుగా ప్రకటించుకుంటారు, స్వస్థత లేక బాగుపడిన వారి అడ్రసు మాత్రం చెప్పరు.

రాబోవు క్రైస్తవనాడుల్లో పై వాటికి సంబంధించిన వివరణలు వరుసగా వస్తాయి. చదవండి! అలాంటి వారిని నిలబెట్టి ప్రశ్నించి, సరిచేయండి!!

మీ దృష్టిలోనూ ఇప్పటికే ఎవరైనా అలాంటివారు ఉంటే మాకు వెంటనే తెలియజేయండి.

## మినిస్ట్రీలు... మేడిపళ్లేనా!

మేడిపండు పొట్టవిప్పి చూస్తే పురుగులుండన్నది చిననాడే మనం నేర్చుకున్న పద్యభావం. నేడు పరిచర్యలు చేస్తున్నామన్న మినిస్ట్రీల్లో అత్యధికం మేడిపండు కోవకే చెందుతాయన్నది ఆయా మినిస్ట్రీలతోనే చాలా విధాలుగా సంబంధాలున్న వారి సాక్ష్యాలు. మినిస్ట్రీల అధిపతులు ఈ విషయంలో జాగ్రత్తపడాలి. సరిచేసుకోవాలి. లేకుంటే సర్వ నాశనం తప్పదంటున్నారు బైబిల్‌లో దేవుని మనసెరిగిన విశ్వాసులు, క్రైస్తవేతరులు కూడా. దొరల సొమ్ములతో సక్రమ సేవ చేయని ఎన్నో మినిస్ట్రీలు ఇప్పటికే సర్వనాశనమయ్యాయి. జాగ్రత్త సుమా! ఈ విషయాన్ని 'క్రైస్తవనాడు' కూడా గత పదేండ్ల నుంచి చెబుతూనే ఉంది.

# అధికారం, ఆయువు, సక్రమ సంపాదన, దాన్ని అనుభవింపజేయుట...

## దేవుని వల్లే!

ఈ లోకాన జీవిస్తే దేవుని కృప వల్లే! దాన్నెరిగి ఈ లోకాన జీవిస్తే 'సంపూర్ణంగా' అనుభవించగలం. అది లేకే వాటిని నేటికెందరో వాటిని 'సగంలోనే' విడచివెళ్లిపోయారు. ఇది చరిత్ర సాక్ష్యం. అందువల్ల దేవుని యెడల భయభక్తులతో జీవించాలన్నది ఆధ్యాత్మికుల బోధ. దాన్ని విని ఆచరించి చూపితే చాలు! ఇహంలోనే పరాన్ని చూడగలమంటారు.

**యుగములన్నిటను దేవుని నామము స్తుతి నొందును గాక. ఆయన కాలములను సమ యములను మార్చువాడైయుండి,'రాజులను త్రోసివేయుచు నియమించుచు' ఉన్నవాడును.** ★

దేశంలోను, రెండు తెలుగు రాష్ట్రాల్లోను కొత్త ప్రభుత్వాలేర్పడ్డాయి.. కుదురు కుంటున్నాయి. ఎన్నికైన వారి పరిస్థితీ అలాగే కన్పడతోంది. ఇక ముందు నుంచీ దేశం, రాష్ట్రాలు ముమ్మందుకు పురోగతిలో దూసుకెళ్లాలి. అపుడే మన దేశం అనేకులనుకునేట్లు ప్రపంచంలో ముఖ్య స్థానానికి చేరుతుంది. అందుకు నాయకుల ఆలోచనా ధోరణి తోడవ్వాలి. ప్రజల్నుంచి సహాయ సహకారాలుండాల్సిందే. అలాగుండాలన్నదే మా ప్రార్థనంటున్నారు ఇరు రాష్ట్రాల్లోనున్న క్రైస్తవులు.

అలాగే అధికారములు దేవునివల్ల ఇవ్వబడ్డాయని, అవి 'సంపూర్ణంగా' అనుభవించాలన్నా ప్రజల్లో 'చిరస్థాయగా' నిలవాలన్నా దేవుని ఆశీర్వాదం తప్పనిసరి. లేకుంటే అధికారమెచ్చీ అనుభవించలేనివారెందర్నో గతంలో చూసాం. వారి కోవలోకి వీరూ వెళ్లిపోతారంటున్నారు. కాబట్టి ఎన్నికైన వారందరూ దేవునివల్ల దయచేయబడిన అధికారమును ప్రజలకందించే విధాన శాయశక్తులా ప్రయత్నిస్తారని ఆశిస్తూ... వారికోసం మేం ప్రార్థిస్తామంటున్నారు. వారి నిస్వార్థ ప్రార్థనల్లో మేమూ భాగమేనంటున్నారు అది విన్న విశ్వాసులు. దేవుడు మనకట్టి ఆశీర్వాదాలు ఇచ్చుగాక. 'అంటూ దీవిస్తున్నారు దైవ జ్ఞాన అనుభవజ్ఞులైన పెద్దలు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను; ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; 'ఉన్న అధికారములు దేవునివలననే నియమింప బడియున్నవి'. కాబట్టి అధికారమును ఎదురించు వాడు దేవుని నియమమును ఎదురించు చున్నాడు; 'ఎదురించు వారు తమ మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు;' 'ప్రభుత్వము చేయువారు చెడ్డకార్యములకేగాని మంచి కార్యములకు భయంకరులు కారు; నీకు మేలు చేయుటకు అధికారులు దేవుని పరిచారకులు'.** ★

## టిప్స్ :

❑ స్వచ్ఛమైన బాదం నూనె చర్మానికి చక్కని టానిక్‌లా పనిచేస్తుంది. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీములు, లోషన్లకు బదులుగా ఆల్మండ్ ఆయిల్ వాడకం మంచి ఫలితాలనిస్తుంది. చలికాలంలో అన్ని రకాల చర్మతత్వాల వాళ్లూ దీనిని వాడవచ్చు. ముఖంతో పాటుగా చేతులు, కాళ్లకు కూడా (చలికి ఎక్స్‌పోజ్ అయ్యేంత వరకు) రాస్తుంటే మాయిశ్చరైజర్‌గా పని చేస్తుంది. చర్మం మీదున్న మచ్చలు, గీతలు వంటివి తొలగిపోతాయి.

❑ ఒక్కొక్కసారి స్నానం చేసినా, ఏ సబ్బుతో ముఖం కడిగినా తాజాగా ఉన్నట్లనిపించదు. కాలుష్యం చర్మరంధ్రాల్లో పట్టేసినప్పుడు, జిడ్డు మరీ ఎక్కుగా ఉన్న ప్పుడు ఇలా ఉంటుంది. ఈ సమస్యపోయి ముఖం తాజాగా, శుభ్రంగా ఉండాలంటే బొప్పాయి గుజ్జు చక్కని మందు. మమూలుగా ప్యాక్‌కు వాడేకంటే ఎక్కువ మోతాదు గుజ్జు అవసరమవుతుంది. ముందుగా సగం గుజ్జును ముఖానికి, మెడకు పట్టించాలి. పది నిమిషాల తర్వాత తుడిచేసి ముఖానికి ఆవిరిపట్టాలి. ఆవిరి పట్టిన తరువాత మిగిలిన గుజ్జుతో ప్యాక్ వేయాలి. ఆరిన తరువాత చన్నీటితో కడగాలి.

# భూమి యెహోవాది. అక్రమంగా అమ్మిన వారు శాపగ్రస్తులు

### దేవుని సేవకు ఇవ్వబడిన భూములను ఆక్రమించి అమ్ముకున్నవారు ఎవరైనా బాగున్నారా? కుటుంబసాక్ష్యాలైనా మంచిగున్నాయా?

ఎట్టి పరిస్థితుల్లోను బాగుండవని బైబిల్లో లేఖనాలను గ్రహించి, బోధిస్తున్న అనేక బోధకులంటున్నారు. రాష్ట్రంలో అలాంటివారు ఇప్పటికే ఎందరో శ్రమలపాలైయ్యారు. మరెందరో రోగాలపాలయ్యారు. ఇంకొందరు కుటుంబీకులను, కుటుంబ సాక్ష్యాలను పోగొట్టుకున్నారు. వీటిని బట్టి ఆలోచిస్తే బోధకులు చెప్తున్నది నిజమని నమ్మక తప్పట్లేదు. స్థల వివాదాల్లో కూరుకున్న వారు ఇప్పటినుంచైనా మారాలి. దేవుని సేవకు మునుపటి రోజుల్లో మిషనరీలు ఇచ్చిన భూముల్ని అముకమకోకండి. నాశనపాత్రులు కాకండి. దైవోగ్రత మరింతగా మీపై కుమ్మరింపబడక మునుపే మారుమనస్సు పొందండి. మిమ్మల్ని, మీ కుటుంబీకులను ఆ ఉగ్రతనుంచి కాపాడుకోండి. ఇది అనేకమంది క్రైస్తవ భక్తుల మనోవేదన. కోరిక కూడా!

అందరూ అంతటా సంతోషానందాలతో జీవిస్తూ దేవుని పరిచర్య జరిగించాలన్నది 'క్రైస్తవనాడు' కోరిక. అందరూ అలావుంటేనే కదా దేవునికి మహిమ! మిమ్మల్ని బట్టి లోకస్థులచే దేవుని నామం దూషింపబడరాదన్న యేసు మాటలే ఈ శీర్షికని గ్రహించాలని కోరుతూ...

– బ్రదర్ వైకెయార్

## లోకోక్తులు:

※ ఎప్పుడూ ఎదుటివారిని మోసం చేయాలని చూడకు, ముందు నీవే మోసపోగలవు.–స్వామీ వివేకానంద

※పుస్తకాలు మాత్రమే చదివితే చాలదు. వాటితోపాటు మనుష్యుల్ని కూడా చదవడం నేర్చుకో. అన్నిటి కంటే ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో. –క్వార్లెన్

※ నిన్నెవరూ ప్రేమించకుండా ఉన్నట్లయితే అది తప్పకుండా నీ తప్పే అని తెలుసుకో. –డా.డ్రిడ్జ్

※ 'ప్రేమ' యుద్ధం వంటిది. మొదలుపెట్టడం చాలా సులభం. కాని ముగించడం చాలా కష్టం. –టాల్‌స్టాయ్

※ ఆలోచనకు కార్యరూపం ఇవ్వటం ప్రధానం. లేకుంటే ఆలోచన ఆలోచనలాగే మిగిలిపోతుంది.

– గౌతమబుద్ధుడు.

※ తన ఆశలకూ శక్తి సామర్థ్యాలకూ మధ్య ఉన్న అగాధాన్ని అర్థం చేసుకున్నవాడు సుఖపడతాడు.

7 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-31 అక్టోబర్ 2016

# శూన్య హృదయము

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్', రాం నగర్, (హైద్రాబాద్)



విశ్వాసి నిండు హృదయముతో దేవుని స్తుతించాలి, ఆరాధించాలి. హృదయము నిండుగా దేవునియెడల కృతజ్ఞత కలిగిఆత్మతో సత్యముతో ఆరాధించాలి. విశ్వాసి హృదయం దేవుని వాక్యముతో నింపబడాలి. నా గిన్నె నిండి పొర్లుచున్నదని కీర్తనకారుడు అంటున్నాడు. నీ హృదయం నిండుగా విశ్వాసముండాలి. విశ్వాసి హృదయమును ఖాళీగా పెట్టుకుంటే అపవాది చోటు చేసికుంటాడు. అపవిత్రాత్మలకు నిలయమైపోతుందని యేసుప్రభువు ఉపమానరీతిగా బోధించాడు.

**"అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదలిపోయిన తరువాత అది విశ్రాంతి వెదకుచు నీరులేని చోట్ల తిరుగుచుండెను. విశ్రాంతి దొరకనందున – నేను వదలివచ్చిన నా యింటికి తిరిగి వెళ్లుదుననుకొని వచ్చి, ఆ యింట ఎవరును లేక అది ఊడ్చి అమర్చియుండుటచూచి, వెళ్లి తనకంటె చెడ్డవైన మరి యేడు దయ్యములను వెంట బెట్టుకొని వచ్చును. అవి దానిలో ప్రవేశించి అక్కడనే కాపురముండును. అందుచేత ఆ మనుష్యుని కడపటిస్థితి మొదటిస్థితికంటె చెడ్డదగును. అలాగే యీ దుష్టతరము వారికిని సంభవించెను"**

– మత్తయి 12:43-45

యేసు ప్రభువు చెప్పిన ఈ ఉపమానములో మనుష్య హృదయము యింటితో పోల్చబడింది. ఒక మనుష్యుని హృదయంలో నుండి అపవిత్రాత్మ వెళ్లిపోయిన తరువాత ఆ హృదయము ఊడ్చి శుభ్రము చేసి పరిశుద్ధముగా పవిత్రముగా యున్నది గాని ఖాళీగా ఉన్నది. ఆ మనుష్యుని వదలిపోయిన ఆ పవిత్రాత్మ నీరులేని చోట తిరుగుచు విశ్రాంతి దొరకక తిరిగి ఆ మనుష్యుని యింటికే వచ్చి అది ఖాళీగా ఉండుట చూచి తనకంటే చెడ్డవైన మరి ఏడు దెయ్యములను వెంటబెట్టుకొని ఆ మనుష్యుని యింటిలో ప్రవేశించింది. ఇప్పుడు ఆ మనుష్యుని హృదయంలో ఎనిమిది దెయ్యములు ఉన్నవి. అతని కడపటిస్థితి మొదటిస్థితి కన్నా మరి మరి చెడ్డదైపోయింది. అందుకే మన హృదయము ఖాళీగా పెట్టుకోకూడదు రక్షింపబడిన తరువాత నీ హృదయము నిండుగ దేవుని వాక్యము ఉండాలి. దేవుని స్తుతులతో, విశ్వాసముతో, వాగ్దానములతో నింపుకోవాలి. అపుడు దుష్టుడు నిన్ను ముట్టడు. ఏ అపవిత్రాత్మ నీలో ప్రవేశించదు. దేవుడు తన బిడ్డల హృదయమును సంపూర్ణముగా నింపుతాడు.

**"ఆ సంఘము ఆయన శరీరము సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది."**

– ఎఫెసీ 1:23

నీకు ఏ కొదువ లేకుండా నీ హృదయము దేవుని ఆత్మతో ఆయన సన్నిధితో నింపబడాలి. నీ హృదయము ఖాళీగా ఉంచుకోకూడదు. ప్రార్థించి పరిశుద్ధాత్మను పొందాలి. తన్ను అడుగువారికి కొలతలేని పరిశుద్ధాత్మను నిశ్చయముగా దేవుడు అనుగ్రహిస్తాడు. పాత నిబంధన గ్రంథములో కాలేబు, యెహోషువలు నిండు మనస్సుతో దేవుని సేవించారు. అలాగున నీవు ఏ పని చేసినా నిండు మనస్సుతో చేయాలి. నిండు హృదయముతో చేసే పనిలో అపజయముండదు. ఏ మనుష్యుడు నీ ఎదుట నిలువలేడు. సాతానుడు నీ యొద్ద నుండి పారిపోతాడు. నీ కుటుంబము కొరకు నిండు మనస్సుతో ప్రయాసపడితే దేవుడు తప్పక నిన్ను నీ కుటుంబమును ఆశీర్వదిస్తాడు. నిండుమనస్సుతో దేవుడైన యెహోవాను వెంబడించినందున కాలేబు హెబ్రోనును స్వాస్థ్యముగా పొందాడు.

**" యెఫున్నె కుమారుడైన కాలేబు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించువాడు గనుక యెహోషువ అతని దీవించి అతనికి హెబ్రోనును స్వాస్థ్యముగా ఇచ్చెను."** – యెహోషువ 14:13

కాబట్టి దైవకార్యములు చేసేవారు : దేవుని సేవించేవారు, దేవుని వెంబడించేవారు. నిండు హృదయముతో చేయాలి. పూర్ణహృదయంతో పూర్ణాత్మతో పూర్ణబలముతో దేవుని సేవిస్తే నీకిక తిరుగుండదు. నీ సేవ దినదినాభివృద్ధి పొందుతూ ఫలభరితముగా ఉంటుంది. నీవు చేసే ప్రతి పని నిండుహృదయముతో చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు.

**"యెహోవా చెప్పినట్లు యెహోవా మోషేకు ఆ మాట సెలవిచ్చినప్పటి నుండి ఇశ్రాయేలీయులు అరణ్యములో నడచిన యీ నలువది ఐదు ఏండ్లు ఆయన నన్ను సజీవునిగా కాపాడి యున్నాడు ఇదిగో నేనిప్పుడు ఎనుబదియయిదేండ్ల వాడను. మోషే నన్ను పంపిననాడు నాకెంతో బలమో నేటివరకు నాకంత బలము. యుద్ధము చేయుటకు గాని వచ్చుచు పోవుచునుండుటకు గాని నాకిప్పటియట్లు బలమున్నది."** – యెహోషువ 14:10,11

నిండు మనస్సుతో దేవుని సేవిస్తే మన ఆరోగ్యము బలము క్షీణించదు. కాలేబు 45 ఏండ్లున్నప్పుడు తన కెంత బలమున్నదో 85 ఏండ్లప్పుడు కూడ అంతే బలమున్నదని చెబుతున్నాడు. అతడు నిండు హృదయముతో దేవుని సేవించినందున ఆరంభములో ఉన్న బలము అవసానములో కూడ ఉన్నది. అతని ఎదుట ఏ మనుష్యుడు నిలువలేకపోయాడు. అతడు అడుగుపెట్టిన ప్రతిస్థలమును దేవుడతనికి స్వాస్థ్యముగా ఇచ్చాడు. నిండుకుండ తొణకదు అని అంటారు. ఆలీగుననే నీ హృదయము దేవుని సన్నిధితో దేవుని ఆశీర్వాదములు పొందుతావు.ఇశ్రాయేలు ప్రజలను దేవుడు ఐగుప్తు యొక్క కఠినబానిసత్వము నుండి విడిపించి వాగ్దాన దేశమైన పాలు తేనెలు ప్రవహించే కనానుకు నడిపిస్తున్నాడు. అయినను వారిలో దేనియెడల కృతజ్ఞత లేదు. నిండు హృదయముతో దేవుని సేవంచలేదు. ఎప్పుడూ దేవుడి మీద, దేవుడేర్పరచిన నాయకుడైన మోషే మీద సణుగుతూ తిరుగబడుతున్నారు. దేవుడు మాకిది చేయగలడా అని దేవుని శక్తిని అనుమానిస్తున్నారు. అందుకే ఇశ్రాయేలు ప్రజలు కనాను రాజ్యమును స్వతంత్రించు కోలేకపోయారు. వారిలో ఇద్దరు (యెహోషువ, కాలేబులు) మాత్రమే కనాను రాజ్యములో ప్రవేశించారు. అందుకే నిండుహృదయముతో దేవుని వెంబడించాలి. నిండు హృదయముతో సేవించాలి. అప్పుడు దేవుని వగ్దానములన్నీ నీలో నెరవేరుతాయి. కొందరు తమ నీడను చూచి కూడ భయపడతారు, "నీవు సింహములను నాగుపాములను త్రొక్కెదవు కొదమ సింహములను భుజంగములను అణగ ద్రొక్కెదవు." – కీర్తన 91:13 అని దేవుడు వాగ్దానము చేశాడు. నీకు భయము సంభవించే వేళలో దేవుని ఆశ్రయించాలి. ఆయన వాగ్దానములు జ్ఞాపకము చేసికోవాలి. నీ హృదయము ఎప్పుడూ ఖాళీగా ఉంచకుండ దేవుని వాక్యముతో వాగ్దానములతో నింపుకోవాలి.

**" అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను."** –కీర్తన 91:14

నీ హృదయమును విచారముతో నింపుకోకుండా దేవుని సన్నిధితో నిపుకోవాలి. నీగిన్నె నిండి పొర్లిపోయే అనుభవములోనికి రావాలి. నీవు దీవింపబడాలి నీ ద్వారా ఇతరులు కూడ దీవింపబడాలి. విశ్వాసి ఎప్పుడూ ఇతరులకు ఆదరణకరముగా, ఆశీర్వాదకరముగా ఉండాలి. నీ హృదయములోనే కలవరము, సందేహము, భయము ఉంటే ఇతరులు దేవుని తట్టు ఆకర్షింపబడరు. నీ హృదయం నిండిన దానిని బట్టే నోరు మాట్లాడుతుంది. నీ హృదయము విశ్వాసముతో దేవుని వాగ్దానములతో నింపుకుంటే బధతో ఎవరైనా నీ దగ్గరకు వస్తే ఆదరణకరమైన విశ్వాసపు మాటలు మాట్లాడుతావు. నీ తోటి విశ్వాసులు బలహీనులైనప్పుడు నీవు బలపరచాలి.

**" క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండనియ్యండి."**

– కొలస్సీ 3:15

విశ్వాసి హృదయములో సమాధానము నిండుగా ఉండాలి. విశ్వాసులు కలహమునకు దూరముగా ఉండాలి. ప్రతిదానికి కలహించే స్వభావం నీలో ఉంటే తొలగించుకోవాలి. కయ్యానికి కాలుదువ్వడము సాతాను స్వభావము. మీరు ఆత్మపూర్ణులయితే సమాధానమనే ఆత్మఫలముతో నిండియుంటారు. సమాధానమునే కోరుకోవాలి. కలహాలు మనస్పర్ధలకు చోటివ్వకుండా వెట వెంటనే క్షమించే స్వభావం కలిగియుండాలి. చంటిబిడ్డలాంటి నిర్మలమైన మనస్తత్వము కలిగియుంటే పరలోకరాజ్యము స్వతంత్రించుకుంటావు.

**"సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానముచేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి,"**

–కొలస్సీ 3:16

క్రీస్తును గూర్చిన గానములతో నా హృదయము నిండియుండాలి. సంగీతములతో కీర్తనలతో దేవుని స్తుతించాలి. నీ హృదయము నిండుగా విశ్వాసము, దేవుని వాక్యము, వాగ్దానములు, స్తుతులు, దేవుని సన్నిధి, పరిశుద్ధాత్మ తో నిండియుంటే అపవాదికి చోటు ఎక్కడుంటుంది అపవాదికి ఇసుమంత కూడ చోటివ్వకూడదు. తీరిక సమయములో పాటలుపాడి దేవుని కీర్తించు, నామములతో దేవుని స్తుతించు, ప్రార్థనచేయి, వాగ్దానములు స్మరించుకో, ఆత్మలో ఆనందిస్తుంటే నీ హృదయము దైవసన్నిధితో నిండిపోతుంది. అపవాది నీ దరిదాపులలోకి రాడు.

విశ్వాసి హృదయము ఎల్లప్పుడు క్రీస్తుప్రేమతో నిండియుండాలి. నీలో ప్రమలేకుంటే వ్యర్థడవు. ఆత్మవరములతో నింపబడినా కొండలను పెకిలింపగలిగే విశ్వాసము కలిగియున్నను, ప్రవచించే కృపావరము కలిగియున్నా నీలో ప్రేమ లేకుంటే అంతా వ్యర్థమని అపొ.పౌలు కొరింథీ సంఘమునకు వ్రాస్తున్నాడు. కాబట్టి దేవుని ప్రేమతో మన హృదయం నిండియుండాలి.

**" ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది."**

–రోమా 5:5

దేవుని ప్రేమ నీలో ఉన్నప్పుడు ఎలాంటివారిపైనా ప్రేమించే శక్తిని పొందుతావు. నీకు కీడుచేసిన వారిని, నీ మీద అసూయపడే వారిని కొండెములు చెప్పేవారిని నీ పగవారిని కూడ ప్రేమించగలుగుతావు. ప్రేమ దోషములన్నిటినీ కప్పుతుంది. కుటుంబములో, సంఘములో, ఉద్యోగ స్థలములో సంబంధ బాంధవ్యములు నిలిచి యుండాలంటే ప్రేమ ఎంతో అవసరము. ఇతరులు నీకు ద్రోహము తలపెట్టినా అది మరచిపోయి అట్టివారిని దేవుని ప్రేమతో క్షమించి ప్రేమించాలి. అన్యులకు దేవుని బిడ్డలకున్న వ్యత్యాసమిదే. మనము కీడుకు ప్రతికీడు చేయకుండ ఉంటాము. నీలో యేసుప్రభువు ఉన్నాడు. కాబట్టి వీటన్నిటిని జయించే పరిశుద్ధాత్మశక్తిని నీవు పొందాలి. అభిషేకము కాడిని విరుగ గొడుతుంది. అప్పుడు నీకు ఏదీ ప్రయాసముగా భారముగా అనిపించదు. నేను సాత్వికుడను. దీనమనస్సు కలవాడను. మీరు నాయొద్ద నేర్చుకొనుడని ప్రభువు చెప్పాడు. కాబట్టి నీ హృదయము క్రీస్తు ప్రేమతో నింపబడాలి.

వాక్యము ధ్యానిస్తున్న నీ హృదయము పాపముతో నిండియుంటే దానిని తొలగించుకొనుటకు యేసు రక్తమును ఆశ్రయించాలి. యేసురక్తము సమస్త దుర్నీతి నుండి నిన్ను పవిత్రునిగా చేస్తుంది. నీలో నుండి మచ్చ, డాగు, కళంకమును తొలగిస్తుంది. దావీదు భక్తుడు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము, హిమము కంటే తెల్లగా నన్ను చేయుమని ప్రార్థిస్తున్నాడు. నీవు నీ పాపమును ఎంతో కాలము కప్పుకోలేవు, పాపము ఒప్పుకొని దానిని విడిచి పెట్టాలి. ఒకవేళ నీకు పాపమును జయించే శక్తి లేకుంటే దేవుని సహాయం కోరాలి. నాశనకరమైన గుంట గల దొంగ ఊబి నుండి దేవుడు నిన్ను పైకెత్తి రక్షణతో అలంకరించే క్రీస్తనే బండమీద నీ పాదములు స్థిరపరచి, తనకు స్తోత్రరూపమగు క్రొత్త గీతమును నీ నోట ఉంచుతాడు. నీ స్వశక్తితో పాపమును జయించలేవు. యేసురక్తము ద్వారానే నీకు పాపవిమోచన కలుగుతుంది. కావున యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని నీ హృదయమందు విశ్వసిస్తే రక్షింపబడతావు.

**"అదేమనగా – యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఎలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును. ఏమనగా ఆయనయందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది. యూదుడని గ్రీసు దేశస్థుడని భేదములేదు. ఒక్క ప్రభువే అందరికి ప్రభువైయుండి, తనకు ప్రార్థనచేయు వారందరి యెడల కృపచూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు. ఎందకనగా – ప్రభువు నామమును బట్టి ప్రార్థనచేయువాడెవడో వాడు రక్షింపబడును."**

నీ పాపభారమును ఇంకెన్నాళ్లు మోస్తావు. హృదయ ఆవేదన ఎంత కాలయు భరిస్తావు. నేడే యేసునొద్దకు రావాలి. నీ హృదయము ప్రభువుకు అప్పగించు. నీ హృదయము నిండుగా దేవుడుంటే నీకింకేమీ కొదువుగా ఉండదు. నీ హృదయము దేవునికి ఆలయముగా పరిశుద్ధాత్మకు నిలయముగా మారిపోవాలి. మనము ఆయనయందు ఉనికి కలిగియున్నాము. ఆయన యందు చలిస్తున్నాము. విశ్వాసముతో జీవిస్తున్నాము. ఇంక నీకు ఎలాంటి భయము, దిగులు లేదు. దేవుడే తోడైయుండి సదాకాలము నడుపుతాడు.

మోషే తరువాత ఇశ్రాయేలు ప్రజలకు నాయకుడిగా దేవుడు యెహోషువను నియమిస్తాడు. లక్షలాది జనమునకు నాయకత్వము వహించడానికి యెహోషువ భయపడుతుంటే దేవుడు

యెహోషువతో భయపడకు, నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుండి నడిపిస్తానని వాగ్దానము చేశాడు. దివారాత్రము ధర్మశాస్త్రము ధ్యానిస్తు నీ హృదయము నిండా దేవుని వాక్యము నింపుకుంటే నీవు నడుచుమార్గములో తొట్రిల్లవని చెప్పాడు. నీ హృదయములో దేవుడే నివసించాలి. వ ం

ఇంటికి ఎవరైనా గొప్పవారు, ఉన్నత హోదా కలిగినవారు లేదా గొప్ప దైవజనులెవరైనా వస్తున్నారంటే చురుకుగా ఇల్లంతా చక్కగా సర్ది శుభ్రముగా ఉంచుతాము. ఆలాగుననే దేవాదిదేవుడు, పరిశుద్ధుడు, నిత్యనివాసి మహోన్నతుడైన దేవుడు నీ హృదయములో నివసించాలంటే నీ హృదయము పరిశుద్ధముగా పవిత్రముగా ఉండాలి.

ఒక కుష్టురోగి ప్రభువు యొద్దకు వచ్చి ప్రభువా, నీకిష్టమయితే నన్ను శుద్ధునిగా చేయుమని వేడుకున్నప్పుడు – నాకిష్టమే శుద్ధుడకు కమ్మని చెప్పగానే వాని కుష్టు వదలిపోతుంది. ఒకవేల నీలో పాపమనే కుష్టు ఉంటే ప్రభువును వేడుకుంటే ఆయన నిన్ను శుద్ధునిగా మార్చివేస్తాడు.

**"నీ హృదయమును నాకిమ్మని"** ప్రభువు అంటున్నాడు. నీ హృదయం దేవుని చేతిలో పెడితే పరిశుద్ధముగా పవిత్రముగా పదిలముగా ఉంటుంది. అందుకే నీ హృదయమును దేవునికే సమర్పించాలి.

నీ హృదయములో ఏ విగ్రహమునకు చోటివ్వకూడదు. నీవు దేవుని కంటే ఎక్కువగా దేనిని ప్రేమించినా అది విగ్రహముగా మారిపోతుంది. మీ హృదయములో దేవునికి రోషము పుట్టించు విగ్రహములను పెట్టుకొని, నా సన్నిధిలో విచారణ చేయడానికి వచ్చారా. అని దేవుడు ప్రశ్నిస్తున్నాడు. నీ హృదయములో దేవుడే నివసించాలి. ఆయనే నీకు నెమ్మది, సమాధానమును అనుగ్రహించేవాడు. కాబట్టి నిండు హృదయముతో దేవుని ప్రేమించాలి, సేవించాలి, ఆరాధించాలి. నీ హృదయము దేవుని సన్నిధితో పరిశుద్ధాత్మతో నిండియుండాలి. దేవుని వాక్యముతో, వాగ్దానములతో నీ హృదయం నిండియుండాలి. ఆత్మపూర్ణులుగా ఉండాలి.

ప్రార్థన : ప్రభువా, నిండు హృదయముతో నిన్ను వెంబడిస్తు నిన్ను ప్రేమిస్తు ముందుకు సాగిపోయే కృపనివ్వండి. మా హృదయము పరిశుద్ధాత్మకు నిలయముగా ఉండి మేము పరిశుద్ధాత్మకు నిలయముగా

ఉండి మేము పరిశుద్ధాత్మ పూర్ణులుగా జీవించడానికి సహాయము చేయండి. మా గిన్నె నిండి పొర్లిపోయే అనుభవములోకి నడిపించండి. పూర్ణహృదయముతో పూర్ణవివేకముతో సంపూర్ణ విధేయతతో నిన్ను సేవించే కృప దయచేయమని యేసునామములో అడుగుచున్నాము. తండ్రీ. ఆమేన్..

### నమ్మాలి మీరు..!

**నా జనులలో దుష్టులున్నారు... వారి యిండ్లు కపటముతో నిండియున్నవి, దాని చేతనే వారు గొప్పవారును ఐశ్వర్యవంతులును అగుదురు. వారు క్రొవ్వి బలిసియున్నారు. అంతేకాదు అత్యధికమైన దుష్కార్యములు చేయుచున్నారు... అట్టి వారిని చూచి నేను శిక్షింపకయుందునా? అట్టి జనులకు ప్రతి దండన చేయకుందునా? ★**

చదివారుగా! అది దేవుని మాట. నెరవేరక తప్పదు. ఇప్పటికే అట్టివారెందరో నశించిపోయారు. ఇంకా అనేకులు యేసుక్రీస్తు సేవ పేరున ధనాన్ని సంపాదించి గొప్పవారై విలాసాలు వెలగబెడుతున్నారు. నశించిపోయినవారి కోవలో వీరు చేరకూడదన్నదే మా కోరిక. కాబట్టి దేవుడు శిక్షింపక మునుపే అట్టి ఐశ్వర్యవంతులు మేలుకొనాలని తెలియజేస్తున్నాం.

### ఆచరించాలి మరి..!

హైద్రాబాద్ లో...



SAM SARELLA PLAZA

గచ్చిబౌలి - శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రక్కన, నార్సింగ్ జంక్షన్.

సికింద్రాబాద్ & విశాఖలో.. అందుబాటులో

2&3 బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్లు!

సికింద్రాబాద్ & విశాఖపట్నం గాజువాక, ఎండాడ, పోతినమల్లయ్య పాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగాను రెండు మరియు మూడు బెడ్ రూమ్ లతో అపార్ట్‌మెంట్లు అందుబాటు ధరల్లో ఉన్నాయి. అన్ని రకముల సదుపాయాలతో తక్షణం దిగేందుకు అనువుగా ఉన్న అపార్ట్‌మెంట్లు నాణ్యతలో రాజీలేని విధంగా నిర్మాణంగావించబడ్డాయి. నిర్మాణ సంస్థకు చెందిన వారు క్రైస్తవులైనందువల్ల క్రైస్తవులకు ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నారు. ఆసక్తిగలవారు సంప్రదించవచ్చు.

2 B/K 20 అపార్ట్‌మెంట్స్ (Total 20,000 Sft)

← బిల్డింగ్ మొత్తంగా అమ్మకం / లాంగ్ లీజు

హైద్రాబాద్ లో 20 అపార్ట్‌మెంట్లుగల బిల్డింగ్ మొత్తం అమ్మకం / లీజు కు గలదు. పూర్తి వివరాలకై తమను సంప్రదించవచ్చని "శామ్ సరెల్ల ఎంటర్‌ప్రైజెస్" నిర్మాణసంస్థ వారు తెలియజేస్తున్నారు.

| గాజువాక ఉడా కోలని (విశాఖ) | ఎండాడ (విశాఖ) : | పియం పాలెం (విశాఖ) : |
|---|---|---|
| MIG 306 & 307 | SARELLA RESIDENCY | పియం పాలెం YSR |
| 1450 SFT - 3 BedRoom | 2 BedRoom Flats | స్టేడియం ఎదురుగా |
| 1600 SFT - 3 BedRoom | 1000 SFT - 6 కలవు | అపార్ట్‌మెంట్ కలదు |

సికింద్రాబాద్‌లో... Ready to Occupy Sale / Lease

మానస సరోవర్ హైట్స్ ఫేజ్-1 గేటెడ్ కమ్యూనిటీ లో 3 బెడ్ రూమ్ 1500 SFT : 2 బెడ్ రూమ్ 1200 SFT

సంప్రదించండి : 9032316939 / బ్రదర్ వైెయార్ (క్రైస్తవనాడు) 9346960601

విశాఖపట్నం లో...



SARELLA RESIDENCY

ఎండాడ పెట్రోల్ బంక్ వెనుక

Builders
SAM SARELLA
ENTERPRIZES
Hyderabad / Visakhapatnam

All Apts. are Ready to Occupy

JC Designs 9866113513

## మాకప్పనంగా వస్తేనే... మీకిస్తాం!

వీరి ముక్కూమొఖం ఎరుగని విదేశీయులు వీరు పంపిన కాగితపు లెక్కలను చూచి, నమ్మి వీరికి కోట్ల రూపాయలివ్వాలట! అపుడు ఇక్కడ సువార్తసేవ చేస్తున్న వారికిస్తారట!! ఇదోరకం ముష్టివాళ్ల దారిద్ర్యపు ఆలోచన. వస్తే ఇచ్చేవారిగా గాక... ఉన్నదాంట్లోనే సేవకు సహకరించాలన్నదే దేవునికిష్టమంటు న్నారు బైబిల్లో పట్టున్నవారు. తమకున్నదే ఇవ్వలేనివారికి అప్పన్నంగా వస్తే మాత్రం ఎలా ఇవ్వబుద్దేస్తుందనీ ప్రశ్నిస్తున్నారు. వారు క్రైస్తవులే కారనీ అంటున్నారు. వారిని దౌర్భాగ్యులుగా గుర్తించాలనీ విన్నవిస్తు న్నారు. నిజమే కదా! లేమిలో కూడా రెండు కాసులు కానుకపెట్టెలో వేసిన విధవరాలును ప్రభువేవిధంగా ఘనపర్చారోనన్నదానికి బైబిలే సాక్ష్యం. మీరేమంటారు?

-బ్రదర్ వై. కనకరాజు



CHRISTAVA NESTAM.COM
Search, associate and strengthen

కేవలం 500 రూ॥ లకే వెబ్‌సైట్
సెల్ : 7075000019

## నీ 'లో' ఉన్నదెవరు?

దేవుడుంటే... నీవు చేస్తున్న, చేయనున్న ప్రతి దైవచిత్తానుసార కార్యక్రమానికి దైవ ప్రేరేపణతో అనేకుల నుంచి సహాయం వస్తుంది. అడిగి తీసుకుంటావు. అడుక్కోవడానికి, అడిగి తీసుకోవడానికి గల వ్యత్యాసాన్ని నీవు సుళువుగానే గ్రహించగలవు. -బ్రదర్ వైకెయార్

## దేవుడు ఇచ్చేది x సాతాను ఇచ్చేది

దేవుడు మనకు వాక్యమిచ్చారు... సక్రమ ఆస్తులూ ఇస్తారు..
ముగింపు పరలోకమే.
సాతాను లోక మహిమ ఇస్తాడు.. అక్రమ ఆస్తులు పోగవుతాయి..
ముగింపు నరకమే!

ఇప్పటికే దీనికెందరో సాక్ష్యులుగా కనబడుతున్నారు. మీకేది కావాలి? మీ ఆలోచనే మిమ్మల్ని గమ్యం చేరుస్తుంది.

– బ్రదర్ వైకెయార్

## తెల్లారిందా... ఇక రాత్రివరకు ఒకటే ఆరాటం... బతుకు పోరాటం!

❑ లోకమహిమే ప్రొద్దున్న లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకొనేవరకు నిన్ను నడుపుతుందా?

❑ నీవు చేయాలనుకున్నవి చేయకుండా లోక మహిమే దాని ఇష్టమొచ్చినట్లు లోకసంబంధ పనుల వెంట నిన్ను పరుగులెత్తిస్తుందా?

❑ అయితే జాగ్రత్తపడు! లేకుంటే అవిశ్రాంత జీవితంతో ఈ లోకాన తలమునకలై 'పోతావు'!

ప్రతి దినాన్ని దేవుడు నిర్ణయించినట్లు నీ జీవితంలో గడపాలి. అపుడే యేసు ఇచ్చు సమాధానమంటే ఎలా ఉంటుందో నీకే తెలుస్తుంది. ఆ సమాధానంతో కూడిన జీవితమే మరనేకులను యేసునొద్దకు నడిపిస్తుంది. క్రైస్తవ జీవితమంటే ఇదే కదా! -బ్రదర్ వైకెయార్

A Hope to Become Medical Doctor

Good News

Admissions Open

Join MBBS (MD) in Philippines



- Medical Council of India, WHO Recognized Universities
- No Donation. Affordable Tuition Fee (Can be Paid Semester Vise Directly to University Account)
- Very Low Processing Fee
- English Medium & Multispeciality Hospital Attached
- Indian Food & Indian Climate
- Hostel Facility Available
- More Than 20,000 Indian Students Studying in Philippines

Contact for More Details & Spot Admission

NEW HOPE EDUCATIONAL CONSULTANCY

5-312, Deepthi Sri Nagar, Madinaguda, Hyderabad - 500 049

Mobile : +91-9866060731, 9963700488, 7680866877

Email : medicaleducation.abroad@gmail.com Web : www.nhec.in



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.